# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 23.03.2025 | 24 క్యారెట్లు 88,215.00 | కిలో వెండి 1,07,445.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:152

www.vishalabharati.com




..మిగతా 3 లో

## వివాదస్పద భూములపై పెట్టుబడిదారులకు మక్కువ

- నగరంలో చర్చనీయాంశంగా మారిన భారీ ల్యాండ్ పార్శిల్
- ప్రభుత్వ భూములకే ఎసరు పెట్టిన ప్రముఖ నిర్మాణ సంస్థ వంశీరాం బిల్డర్స్
- నిషేధిత జాబితాలో నుంచి తొలగించి మరీ నిర్మాణ అనుమతులు

# ఇంజనీరింగ్ దందా


## యథేచ్ఛగా కళాశాలల దొంగ లెక్కలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాల దందా గత కొన్ని సంత్సరాలుగా యధేచ్ఛగా కొనసాగుతోంది. ఇదేంటని ప్రశ్నించే నాథుడే కరువయ్యాడు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలు ఇష్టా రీతిగా కోర్సులు, సీట్లకు అనుమతులు పొందుతున్నాయి. మౌలిక వసతులు, ఫ్యాకల్టీ అద్భుతంగా ఉన్నట్లుగా పేపర్ల మీద చూపించి యూనివర్సిటీ అధికారులను, ఉన్నత విద్యా మండలిని తప్పదోవ పట్టిస్తున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు తప్పదోవ పట్టించడతో ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత పూర్తిగా దెబ్బతింటున్నది. నిజానికి ప్రతి సంవత్సరం 57 వేల మంది కంప్యూటర్ ఇంజనీరింగ్ చదివి గ్రాడ్యుయేట్లుగా బయటకు వస్తున్నారు. కానీ వీరిలో స్కిల్డ్ ఉద్యోగాలు పొందుతున్న వారు కేవలం 5,000 మంది అంటే ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

- సౌకర్యాలు నిల్.. పర్మిషన్స్ ఫుల్
- ఏఐసీటీఈ, యూనివర్సిటీ నిబంధనల ఉల్లంఘన
- అడ్మిషన్స్ వేళ రూ.10-15 లక్షల అక్రమ డొనేషన్లు
- అర్హతలు లేని బీటెక్, ఎంటెక్ వాళ్లతో బోధన
- సిలికాన్ తంబ్‌తో అధ్యాపకుల అటెండెన్స్ మేనేజ్
- 70 కళాశాలల్లో కనీస ల్యాబోరేటరీలు కరువు
- 2400 మంది విద్యార్థులకు 32 మంది బోధన
- సీఎం రేవంత్ రెడ్డి, యోగిత రాణకి, హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సీజేఎస్ ఫిర్యాదు
- 50 వేల మంది చదివితే 5000 మందికి ఉపాధి
- ఉన్నత విద్యామండలతో విచారణ జరిపించాలి
- తరువాతే రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
- సీజేఎస్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ డిమాండ్





### 2400 విద్యార్థులకు 32 మంది ఫ్యాకల్టీ

ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం ప్రతి 60 మందికి ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. ఈ లెక్కన 2,400 మంది విద్యార్థులకు దాదాపు 120 మందికి పైగా అధ్యాపకులు ఉండాలి. కానీ కేవలం 35 మంది ఫ్యాకల్టీలను పెట్టి కళాశాలలను నడుపుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పీహెచ్‌డీ, ఎంఫిల్ చేసిన వాళ్లకు అయితే అత్యధిక జీతాలు ఇవ్వవలసి వస్తుందని, తక్కువ జీతాలతో బీటెక్, ఎంటెక్ అయిపోయిన వారితో బోధన చేయిస్తున్నారు. జేఎన్టీయూ పరిధిలోని దాదాపు 76 కళాశాలల్లో కంప్యూటర్ ల్యాబోరేటరీలు లేవంటే ఎంత దారుణంగా ఉన్నాయో మన కళాశాలలు అనేది స్పష్టమవుతోంది.

### సిలికాన్ తంబ్ లో మనోళ్లు తోపు

మన ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులు ప్రతిరోజూ హాజరవ్వాల్సిన అవసరం లేదు. మొదటిరోజు, ఎగ్జామ్స్, ల్యాబ్ ప్రాక్టికల్స్ సమయాల్లో హాజరయితే సరిపోతుంది. మొదటి రోజు ఇచ్చిన తంబ్ ను సిలికాన్ తంబ్ గా మార్చి దాన్ని సంవత్సరం పాటు నడిపిస్తారు.

### విచ్చలవిడిగా డొనేషన్స్

దాదాపు టాప్‌కళాశాలలు అని చెప్పుకుంటున్న వాటిలో 10 లక్షల రూపాయలకు పైగా డొనేషన్ వసూలు చేస్తున్నారంటే వీరికి విద్యా వ్యవస్థపై ఎలాంటి గౌరవం లేదని

..మిగతా 2 లో

## కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా..?

### నన్ను ఓడగొట్టి ఇంట్లో కూర్చోబెడితే ఎక్కడికి రావాలె



- తెలంగాణ సంపదపై కొందరు గుంటనక్కల్లా కన్నేశారు
- బెల్లం ఉన్న చోటే ఈగల వాలతాయి
- మంచిగ పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట
- ఆంధ్రప్రదేశ్‌లో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?
- రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే
- రాష్ట్రంలో సింగిల్‌గానే గెలుస్తాం
- కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

..మిగతా 2 లో





## 25 ఏళ్ల తర్వాతే డీలిమిటేషన్

- అప్పటిదాకా వాయిదా వేయాలి
- ప్రస్తుత లోక్‌సభ సీట్లను యథాతథంగా ఉంచాలి..
- పునర్విభజన న్యాయసమ్మతంగా జరగాలి
- దక్షిణాది రాష్ట్రాలను శిక్షించేలా ఉండకూడదు
- బాధిత రాష్ట్రాల పార్టీలతో అఖిలపక్షం జరపాలి
- ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేయాలి
- చెన్నైలో సమావేశమైన జేఏసీ తీర్మానం.. డిమాండ్
- 3 రాష్ట్రాల సీఎంలు, పలు పార్టీల నేతల హాజరు
- తదుపరి భేటీ హైదరాబాద్‌లో జరపాలని నిర్ణయం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో పారదర్శకత ప్రదర్శించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని జేఏసీ డిమాండ్ చేసింది. మరో పాతిక సంవత్సరాల వరకూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టవద్దని కోరింది. ఈ మేరకు శనివారం చెన్నైలో జరిగిన జేఏసీ సమావేశం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. పారదర్శకత లోపించిన పునర్విభజన ప్రక్రియను తీర్మానం వ్యతిరేకించింది. కీలక రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందని విమర్శించింది. పార్లమెంటరీ నియోజకవర్గాల్లో మార్పులు నిష్పాక్షికంగా, న్యాయసమ్మతంగా ఉండాలని, బహిరంగ ప్రక్రియ ద్వారా వాటిని చేపట్టాలని

..మిగతా 2 లో



## చెన్నైలో జరిగింది దొంగల ముఠా మీటింగ్

- లిక్కర్ దొంగలంతా ఒక్కటయ్యారు
- దోచుకున్నది దాచుకోవడానికి ప్లాన్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటని తేలిపోయింది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్

..మిగతా 2 లో

## కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకో నీ అబద్ధాలకు శిక్షలే సరిపోవు




- దళితులకు క్షమాపణ చెప్పాలి
- హరీష్‌రావు జస్ట్ ఎమ్మెల్యే మాత్రమే
- ప్రశాంత్ రెడ్డి హోమాలు, పూజలు చేయించడంలోనే బిజీ
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- అసెంబ్లీలో రోడ్ల నిర్మాణంపై ఢీ అంటే ఢీ
- పదేండ్లలో కంటే 15 నెలల్లోనే ఎక్కువ రోడ్ల అభివృద్ధి
- మంత్రి కోమటిరెడ్డి కౌంటర్

..మిగతా 2 లో

## 10,954 గ్రామ పాలనాధికారుల పోస్టులు

- మళ్లీ గ్రామాలకు రెవెన్యూ ఉద్యోగులు
- పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలకు అవకాశం..!
- ఇప్పటికే వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ
- మిగిలిన పోస్టులకు ప్రత్యక్ష నియామకాలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రెవెన్యూ శాఖలో గ్రామ స్థాయిలోని పాత పరిపాలనా వ్యవస్థను పటిష్టం చేయడానికి మార్గం సుగమమైంది. ప్రజలకు అందుబాటులో ఉండి,

..మిగతా 2 లో

## 357 బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్

- డీజీజీఐ సంచలన నిర్ణయం
- 2,400 బ్యాంకు ఖాతాలు అటాచ్
- రూ.126 కోట్ల సొమ్ము ఫ్రీజ్
- 700 విదేశీ ఈ–గేమింగ్ కంపెనీలపై నజర్

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ గూడ్స్ అండ్స్ సర్వీసెస్ ట్యాక్స్ ఇంటెలిజెన్స్(డీజీజీఐ) విభాగం కొరడా ఝుళిపించింది. జీఎస్టీ రిజిస్ట్రేషన్, చెల్లింపుల్లో అవకతవకలకు, నిబంధనల



అతిక్రమణకు పాల్పడిన సంస్థలకు చెందిన 357 వెబ్‌సైట్లను ఇప్పటిదాకా బ్లాక్ చేసింది. భారతదేశంలో ఆన్‌లైన్ గేమింగ్,

..మిగతా 2 లో

## 10,954 గ్రామ పాలనాధికారుల పోస్టులు

తరువాయి భాగం

భూవ్యవహారాలను చూసిన గ్రామ రెవెన్యూ అధికారులు(వీఆర్‌ఓ), గ్రామ రెవెన్యూ సహాయకుల(వీఆర్‌ఏ)లో కొంత మందిని మళ్లీ రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా రెవెన్యూ వ్యవస్థలో 10,954 కొత్త పోస్టులను సృష్టించింది. ఈ పోస్టులకు 'గ్రామ పాలనాధికారులుగా(జీపీఓ) నామకరణం చేసింది. ఈ పోస్టులను మంజూరు చేస్తూ శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఉత్తర్వులను జారీ చేశారు. అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థను రద్దు చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని విధుల్లోకి తిరిగి తీసుకుంటామని హామీ ఇచ్చి వివిధ శాఖల్లో నియమించింది. అయితే... అర్హతలు ఉన్నవారిని రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలంటూ పలు సంఘాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. దాంతో ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలోనే 10,954 పోస్టులను సృష్టించి అర్హత గల వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలలో కొంత మందిని తీసుకోనుంది. దాదాపు 6000 మందిని ఈ రకంగా నియమించనున్నట్లు తెలిసింది. మిగతా పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిన భర్తీ చేయనుంది.



# ఇంజనీరింగ్ దందా

తరువాయి భాగం

అర్థమవుతుంది. వీళ్లు విద్యా వ్యవస్థను కేవలం బిజినెస్ పరంగా మాత్రమే చూస్తున్నారు, సర్వీస్ పరంగా కాదని స్పష్టమవుతుంది.

**ఇన్‌స్పెక్షన్ అప్పుడు రెంటల్ కంప్యూటర్స్**

జేఎన్టీయూ పరిధిలో ఉన్న కళాశాలలకు అధికారులు ఇన్‌స్పెక్షన్ కు వెళ్ళినప్పుడు ముందు రోజే సమాచారం ఇవ్వడంతో, సికింద్రాబాద్ లోని ఒక సెంటర్‌లో కంప్యూటర్లను అద్దెకు తీసుకొచ్చి రాత్రికి రాత్రే ఏర్పాట్లు చేస్తారు.

**వైస్ చైర్మన్ పురుషోత్తం ఆశ్చర్యం**

వారం క్రితం ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం ఇంజనీరింగ్, ఎంబీఏ కళాశాలల్లో ఏం జరుగుతుందో చూడడానికి వెళ్ళారు. ఏ ఒక్క కళాశాలలో కూడా అటెండెన్స్ కానీ రిజిస్టర్స్ కానీ మెయింటైన్ చేయడం లేదు. ఒక కళాశాల ఏకంగా ఇంజనీరింగ్ విద్యార్థుల అటెండెన్స్ తీసుకొచ్చి, ఎంబీఏ విద్యార్థుల అటెండెన్స్ అని ఏకంగా కౌన్సిల్‌లోనే సబ్మిషన్ చేశాడు. ఇలాంటి తప్పుడు అటెండెన్సులు సృష్టిస్తున్నారనడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు.

**తనిఖీ చేశాకే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి: మాసారం ప్రేమ్ కుమార్**

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉన్నత విద్యా మండలికి చెందిన అధికారులు వచ్చి తనిఖీలు చేసి రిపోర్టులు వచ్చిన తర్వాత మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ రిలీజ్ చేయాలని సీజేఎస్ రాష్ట అధ్యక్షులు మాసారం ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు.

## కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకో

# నీ అబద్ధాలకు శిక్షలే సరిపోవు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దళిత సీఎం, పీజీ వరకు ఉచిత విద్య అని చెప్పిన కేసీఆర్..ఆ హామీలను ఎందుకు అమలు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఇది మాట తప్పడమే కాదా? అంటూ నిలదీశారు. మాట తప్పితే తల నరుక్కుంటానని చెప్పిన కేసీఆర్, ఇలా ఎన్ని సార్లు నరుక్కోవస్తుందో? లెక్క పెట్టుకోవాలని చురకలు అంటించారు. శనివారం ఆయన అసెంబ్లీ లోని తన ఛాంబర్ లో చిట్ చాట్ చేశారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు మోస పూరిత మాటలతో పబ్బం గడిపిందన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలకు లెక్కే లేదన్నారు. బీఆర్‌ఎస్ నేతలకు ధరణితో దోచుకుతినడం తప్పా ఏమి తెలవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్ తండ్రి చాటు కొడుకు.. మాజీ మంత్రి హరీష్‌రావు మామ చాటు అల్లుడని ఎద్దేవా చేశారు. వాళ్లు కనీసం డిప్యూటీ లీడర్లు కూడా కాదని విమర్శించారు. వాళ్లతో తాము ఏం మాట్లాడతామని దెప్పిపొడిచారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అప్పుడు డమ్మీ మంత్రిగా ఉండే వారని విమర్శించారు. ఆయనను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కనీసం గుర్తు కూడా పట్టారని అన్నారు. ప్రశాంత్ రెడ్డి మెంటల్ పట్టినట్లుగా మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.

**హరీష్ రావు జస్ట్ ఎమ్మెల్యే మాత్రమే..**

ప్రజలను మోసం చేసినందుకు, ముఖ్యంగా దళితులకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఆయన రాజకీయ జీవితం ఇక క్లోజ్ అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులెవ్వరికీ పవర్స్ లేవన్నారు. కేవలం కేసీఆర్ అండ్ ఫ్యామిలీకి మాత్రమేనని వివరించారు. ప్రస్తుతం హరీష్‌రావు జస్ట్ ఎమ్మెల్యే మాత్రమేనని, తాను మంత్రిని అని కోమటిరెడ్డి గుర్తు చేశారు. హరీష్ రావు మాటలను పెద్దగా పట్టించుకోవాల్సిన, స్పందించాల్సిన అవసరం లేదన్నారు. ఆర్‌ఎస్ నేతలకు అబద్దాలతో బతకడం బాగా అలవాటైందని ఎద్దేవా చేశారు. త్వరలో ఉస్మానియా హాస్పిటల్‌కు టెండర్లు పిలుస్తామని ప్రకటించారు. బీఆర్‌ఎస్ నేతలకు మెంటల్.. మైండ్ పనిచేయడం లేదని విమర్శలు చేశారు. బీఆర్‌ఎస్ నేతలను ఎర్రగడ్డ హాస్పిటల్‌కు పంపించాలని ఎద్దేవా చేశారు. పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన అబద్ధాలకు అసలు శిక్షలే సరిపోవని చెప్పారు. కేసీఆర్ పదిలక్షల అబద్ధాలు ఆడారని విమర్శించారు. కేసీఆర్ మీద సభా హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇవ్వాలని అన్నారు. దళితుడిని సీఎం చేయకపోతే తల తీసుకుంటానని ఆయన అన్నారని గుర్తుచేశారు. కేసీఆర్‌ను తలతీసి ఇవ్వమని అడగాలని అన్నారు. లేదంటే రాజకీయాల నుంచి తప్పుకోమని చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ నేతలు అసెంబ్లీలో అర్థంలేని ప్రశ్నలు వేస్తున్నారని విమర్శించారు. సభలో హరీష్‌రావు వేసిన ప్రశ్నే తప్పు అని చెప్పారు. ఏడేళ్ల నుంచి నారపల్లి బ్రిడ్జ్ కట్టలేక పోయిన బీఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు తనపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు.

అసెంబ్లీలో రోడ్ల నిర్మాణంపై చర్చ సందర్భంగా బీఆర్‌ఎస్ సభ్యుల వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందిస్తూ.. "గత ప్రభుత్వం రూ.8,112 కోట్లతో పదేళ్లలో 6668 కిలోమీటర్ల రోడ్లను మాత్రమే మరమ్మతులు చేసింది. దీనికోసం రూ.4167 కోట్ల అప్పులు చేస్తే వాటిని మేం తీర్చుతున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.4 వేల కోట్లతో నిర్మాణాలు చేపట్టాం. 15 నెలల్లో 15 బ్రిడ్జిలు, 2 వేల కిలోమీటర్ల రోడ్ల పనులు పూర్తిచేశాం. సీఆర్‌ఎఫ్ నిధులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే మేం వచ్చాక.. రూ.850 కోట్లు కేంద్రం నిధులను తెచ్చి 435 కిలోమీటర్ల రోడ్లను నిర్మిస్తున్నాం. 2017లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు గెజిట్ జారీ అయినప్పటికీ ఇప్పటివరకు నిర్మించలేదు. 18 నెలల్లో దాన్ని మేం పూర్తి చేయిస్తున్నాం. దీనికోసం ఎస్క్రో ఖాతాను మేమే తెరిపించాం. రీజినల్ రింగ్ రోడ్డుకు బడ్జెట్ లో రూ.1,525 కోట్లు కేటాయించాం. హ్యామ్ విధానంలో ఏడాదికి రెండు లేదా మూడు విడతలలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ.. పనులు పూర్తి చేస్తాం. గతవారం సేతుబంధన్ కింద రూ.1,240 కోట్ల మంజూరుకు కేంద్రమంత్రి గడ్కరీ అంగీకరించారు. ఇలా మేం కాంగ్రెస్ హయాంలో ఓఆర్‌ఆర్, పీవీ ఎక్స్‌ప్రెస్‌వే, విమానాశ్రయం, మెట్రో నిర్మించాం. మీరు చేసిన ఒక్క మంచి పని గురించి చెప్పండి. బీఆర్‌ఎస్‌హయాంలో నిర్మించిన యాదగిరిగుట్ట ఆలయం పనులకు సంబంధించి రూ.340 కోట్లు బకాయిలున్నాయి. మేం చేసింది చెప్పుకోవడం లేదు. మీ పార్టీలో మామ, అల్లుడు, కొడుక్కి మాటలతో అటాక్ చేయడం దేవుడిచ్చిన వరం... ప్రశాంత్‌రెడ్డి రూ.200 కోట్లతో రోడ్లను నిర్మిస్తే సన్మానం చేసేవాళ్లం. ఆయన సచివాలయం, ప్రగతిభవన్, ఫాంహౌస్ పనులతో పాటు చండీయాగాలు, యజ్ఞాలు చేసేవారు. నా పని అది కాదు. ప్రజలకు మంచి రోడ్లు, రవాణా సౌకర్యం కల్పించడమే'' అని అన్నారు. దీంతో మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, ఇతర బీఆర్‌ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

**మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు..**

అనంతరం మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. స్పీకర్‌ను కలిసి నోటీసు అందజేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రోడ్లు భవనాల శాఖకు సంబంధించిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి ఇచ్చిన సమాధానం సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో సీఆర్‌ఎఫ్ నిధులు రాలేదని, నల్గొండ నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటాయించలేదని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఎస్క్రో ఖాతా తెరవలేదని కోమటిరెడ్డి ఇచ్చిన సమాధానం అవాస్తవమని వివరించారు. తక్షణమే కోమటిరెడ్డిపై తమ సభా హక్కుల ఉల్లంఘన నోటీసును అనుమతించాలని ఎమ్మెల్యేలు టి.హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కేపీ వివేకానంద, ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు స్పీకర్‌ను కోరారు.

# కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా..?

విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

బెల్లం ఉన్నచోటకు ఈగలు వచ్చినట్లు.. తెలంగాణను దోచుకునేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ సంపదపై గుంటనక్కల మాదిరిగా కన్నేసి ఉన్నారు. ఇప్పుడున్న పాలకులు సరిగా చేస్తలేరట. మంచిగా పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట. తెలంగాణలో వచ్చేసారి ఎన్డీఏ కూటమి రావాలని కొన్ని పత్రికలు కథనాలు రాస్తున్నాయి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?'' అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని, పదేళ్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు ఉన్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో 200 మందితో రామగుండం నుంచి ఎర్రవల్లి వరకు 180 కిలోమీటర్ల మేర 'గోదావరి కన్నీటి గోస' పేరిట పాదయాత్ర చేశారు. ఈ బృందంతో శనివారం ఎర్రవెల్లిలో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు తథ్యమని, రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. "నోటికొచ్చిన హామీలిచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. దీనిపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ సర్కార్ హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చేస్తుంటే 'కేసీఆర్ అన్నా ఎక్కడున్నావ్.. రమ్మం'టూ బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు నన్ను ఓడగొట్టి ఇంట్లో కూర్చోబెడితే ఏం చేయాలి? కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా సాధ్యమవుతుంది!? ఆనాడు అధికారం ఇచ్చింది ప్రజలే. ఇప్పుడు అధికారం కాంగ్రెస్ పార్టీకి ఇచ్చింది కూడా ప్రజలే. సరైన పాలకుడిని ఎన్నుకునేటప్పుడే ప్రజలు ఆలోచించాలి. భవిష్యత్తులో ప్రజలు తీర్పు దిశగా ఆలోచించాలి'' అని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్‌ఎస్ శ్రేణులు పోరాడాలని, అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలని అన్నారు.

# 25 ఏళ్ల తర్వాతే డీలిమిటేషన్

తరువాయి భాగం

అభిప్రాయపడింది. ఆ ప్రక్రియలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, ఇతర సంబంధీకులను భాగస్వాములను చేయాలని సూచించింది. పునర్విభజనకు వ్యతిరేకంగా కేంద్రంపై గట్టిగా గొంతెత్తిన స్టాలిన్‌కు ఏడు రాష్ట్రాల నుంచి గట్టి మద్దతు లభించింది. ఆయన ప్రారంభించిన పోరాటంలో 'మేము సైతం...' అంటూ దక్షిణాదిలోని బీజేపీయేతర పార్టీలకు చెందిన పలువురు సీఎంలు, ప్రముఖులు; పంజాబ్ ముఖ్యమంత్రి భాగమయ్యారు. చెన్నైలో శనివారం ఉదయం అధికార డీఎంకే ఆధ్వర్యంలో జరిగిన తొలి ఉమ్మడి కార్యాచరణ కమిటీ సమావేశంలో శిక్షించేలా కాదు.. న్యాయ సమ్మతంగా పునర్విభజన జరగాలంటూ వారంతా ఏక కంఠంతో నినదించారు. ఈ పోరాటంలో స్టాలిన్ వెంట ఉంటామని పలువురు నేతలు స్పష్టం చేశారు.ఒకవైపు కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ పోరాటం, మరోవైపు న్యాయపరమైన కార్యాచరణ దిశగా పని చేసేందుకు నిపుణులతో కమిటీని ఏర్పాటుచేయాలన్న స్టాలిన్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అందరూ ఆమోదించారు. లోక్‌సభ స్థానాల పునర్విభజనను 25 యేళ్లపాటు వాయిదా వేస్తూ, పార్లమెంట్ లో ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టమైన ప్రకటన చేయాలని జేఏసీ సమావేశం తీర్మానించింది. ఎంపీ స్థానాల సంఖ్యను ఏమాత్రం తగ్గించడానికి వీల్లేదని సమావేశంలో నేతలు డిమాండ్ చేశారు. 'పునర్విభజన వల్ల నష్టపోతామని ఆందోళన చెందుతున్న రాష్ట్రాలకు చెందిన పార్టీలను ఆహ్వానించి కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం జరపాలి.' అని జేఏసీ కేంద్రాన్ని కోరింది. పునర్విభజనను వ్యతిరేకిస్తున్న పార్టీలకు చెందిన ఎంపీలతో కోర్ కమిటీని ఏర్పాటుచేసుకుని, పార్లమెంటులో సమన్వయంతోను, స్పష్టమైన వ్యూహంతోను పనిచేయాలని నిర్ణయించింది.

జేఏసీ సమావేశ వివరాలను డీఎంకే ఎంపీ కనిమొళి మీడియాకు వెల్లడించారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధులు రావాల్సి ఉన్నా, అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవ్వరూ రాలేదన్న ప్రశ్నకు స్పందిస్తూ.. వైసీపీ నుండి ప్రతినిధులెవరూ రాకపోయినా, ఈ సమస్యపై ఆ పార్టీ నేత ప్రధానికి లేఖ రాశారని వివరించారు. 'వైసీపీ మీతోనే ఉన్నట్లు భావిస్తున్నారా' అని అడగ్గా.. 'ఆ విషయం మేం చెప్పడం కాదు, లేఖ రాయడం ద్వారా వారే చెప్పారు' అని కనిమొళి వ్యాఖ్యానించారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో జరిగిన సమావేశానికి పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖ నాయకులు హాజరయ్యారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ (సీపీఎం), తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి (కాంగ్రెస్), పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ (ఆప్), కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ (కాంగ్రెస్), బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆ పార్టీ నేతలు వినోద్‌కుమార్, సురేశ్‌రెడ్డి, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఒడిశా మాజీ మంత్రి సంజయ్‌కుమార్ దాస్ బుర్మా, అమర్ పట్నాయక్ సింగ్ (బీజేడీ), పంజాబ్ రాష్ట్ర శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సర్దార్ బల్వీందర్ సింగ్, దల్జిత్‌సింగ్ సీమా, సీపీఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి బినోయ్ విశ్వం, కాంగ్రెస్ కేరళ రాష్ట్ర అధ్యక్షుడు కె.సుధాకరన్, ముస్లిం లీగ్ నేత పీఎంఏ సలామ్, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్, వీడియోసందేశం పంపారు.



## రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకమైంది

- గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చెయ్యాలి
- మహిళలు నాయకత్వ పదవులు పొందాలి
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి



దేవరుప్పల,విశాలభారతి:

రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకమైందని కాంగ్రెస్ పార్టీ నియోకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి పేర్కొన్నారు. శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ మహిళల పాత్ర రాజకీయాల్లో కీలకమైందని, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి మహిళల భాగస్వామ్యం అవసరమని, ప్రతి మహిళా అధ్యక్షురాలు తమ గ్రామంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.పార్టీ కార్యాచరణలో మహిళల భాగస్వామ్యం, మహిళలూ నాయకత్వ పదవులు పొందాలని, యాక్టివ్‌గా పార్టీలో భాగం కావాలని,గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళా అధ్యక్షులు పక్కాగా సమాచారం కలిగి ఉండాలని, సమస్యలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వహించాలని అన్నారు. ప్రతి బూత్‌లో పార్టీ బలపడేలా కార్యాచరణ రూపొందించాలని ,మహిళల ద్వారా ఓటర్లతో నేరుగా సంబంధాలు పెంపొందించాలని, పార్టీ తరపున చేసే సేవా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని,అది ప్రజలతో సంబంధాలను బలోపేతం చేస్తుందని,పార్టీ కార్యకలాపాల్లో తనకు వచ్చిన అనుభవాలను షేర్ చేస్తూ, మహిళలు రాజకీయాల్లో ఎదుర్కొనే సవాళ్లు, అవగాహనలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల మహిళా అధ్యక్షుల అభిప్రాయాలు విన్నారు.రాబోయే కార్యాచరణపై స్ఫూర్తినిచ్చే సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార,మండల మహిళా అధ్యక్షురాలు బోగాల మాలతి రెడ్డి,ఆయా గ్రామాల మహిళా అధ్యక్షురాల్లు, నాయకురాల్లు, తదితరులు పాల్గొన్నారు

## చెన్నైలో జరిగిందిదొంగల ముఠా మీటింగ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

డీలిమిటేషన్ పై చెన్నైలో జరిగిన అఖిలపక్ష సమావేశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చెన్నై సమావేశం దొంగల ముఠా సమావేశంగా అభివర్ణించారు. లిక్కర్ దొంగలు ల్యాండ్ మాఫియా ఒక్కటై చంబల్ లోయ ముఠాగా మారి సమావేశమయ్యారని విమర్శించారు. కరీంనగర్ సమీపంలోని చామనపల్లిలో మెడిసిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. చెన్నైలో జరిగిన అఖిలపక్ష సమావేశంపై ఘాటుగా స్పందించారు. డీఎంకే ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడిందని ఆరోపించారు. అనేక అవినీతి కుంభకోణాల్లో డీఎంకే కూరుకుపోయిందని దాన్నుంచి ప్రజలు దృష్టిని మళ్లించేందుకు డీలిమిటేషన్ పేరుతో దొంగలంతా సమావేశం అయ్యారని ఆరోపించారు. ఆలు లేదు..చూలు లేదు.. అల్లుడి పేరు సోమలింగం అన్నట్లుగా ప్రతిపక్షాల తీరుందని విమర్శించారు. డీలిమిటేషన్ పై ఇంతవరకు గైడ్ లైన్స్ వెలువడనే లేదని, డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు. లిక్కర్ మాఫియా ల్యాండ్ మాఫియా దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయట పడడానికి దొంగలంతా ఒక్కటై చైన్నైలో సమావేశం అయ్యారని విమర్శించారు. చెన్నైలో జరిగేది డీలిమిటేషన్ సమావేశం కాదు... చంబల్ లోయ ముఠా సమావేశమని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో డీఎంకేను ఓడించేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని విమర్శించారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే**

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఒక్కటేనని చెన్నై సమావేశంతో స్పష్టమైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. కేసీఆర్ కుటుంబ అవినీతి కేసులను కాంగ్రెస్ నీరుగారుస్తోందని ఆరోపించారు. కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్లా... జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఫాంహౌజ్ లో గడ్డి పీకుతున్నాడని విమర్శించారు. ఆరు గ్యారంటీలపై పోరాడకుండా కాంగ్రెస్ తో బీఆర్‌ఎస్ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని విమర్శించారు. చెన్నైలో ఆ రెండు పార్టీలు ఒక్కటైనాయని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా దక్షిణాదిలో వికసించేది కమలమేనని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని తెలిపారు.

## 357 బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్

తరువాయి భాగం

బెట్టింగ్, గ్యాంబలింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న మరో 700 ఆఫ్‌షోర్ సంస్థలపై నిఘా పెట్టింది. అనధికార ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై ఇటీవల తీసుకున్న చర్యల్లో భాగంగా 2400 బ్యాంకు ఖాతాలు, రూ.4కోట్ల నగదును డీజీజీఐ అటాచ్ చేసింది. అలాగే, ఆఫ్‌షోర్ గేమింగ్ వెబ్‌సైట్లలో నగదు లావాదేవీలకు వినియోగిస్తున్న యూపీఐ ఐడీలకు అనుసంధానమైన 392 బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసిన డీజీజీఐ రూ.122.05 కోట్లను అటాచ్ చేసింది. కాగా, విదేశాల్లో ఉంటూ నకిలీ బ్యాంకు ఖాతాల ద్వారా భారతీయుల నుంచి డబ్బు వసూలు చేస్తున్న సద్గురు, మహాఖాల్, అభి247 తదితర ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లకు చెందిన ముగ్గురిని డీజీజీఐ ఇటీవల అరెస్టు కూడా చేసింది.




# వివాదస్పద భూములపై పెట్టుబడిదారులకు మక్కువ

## నగరంలో చర్చనీయాంశంగా మారిన భారీ ల్యాండ్ పార్శిల్

## ప్రభుత్వ భూములకే ఎసరు పెట్టిన ప్రముఖ నిర్మాణ సంస్థ వంశీరాం బిల్డర్స్

## నిషేధిత జాబితాలో నుంచి తొలగించి మరీ నిర్మాణ అనుమతులు

**వివాదస్పద భూములుంటే కొంత మంది పెట్టుబడిదారులకు ఎక్కడ లేని ఆశలు పుట్టుకొస్తాయి. చారన పెట్టుబడికి రూపాయిన్నర లాభం వస్తుందని తెలిసి ఎంతకైనా తెగిస్తున్నారు. ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకోవాలని, కోట్లు విలువ చేసే భూములలో వాటాలివ్వాలి. అదే స్థాయిలో పెట్టిన పెట్టుబడికి పదింతల లాభాలను సొమ్ము చేసుకోవాలనే లక్ష్యంతో... కనపడిన ప్రభుత్వ భూములన్నింటిని గుటకాయ స్వాహా అనిపిస్తున్నారు. ఇలా ఇటీవల ప్రముఖ నిర్మాణ సంస్థ వంశీరాం బిల్డర్స్ ఓ భూ వివాదంలో చూపిన చేతివాటం ఇప్పుడు రియల్ ఎస్టేట్ వర్గాలను నివ్వెరపోయేలా చేస్తోంది. వేల కోట్లు విలువ చేసే భూమిని అడ్డికి పావుశేరు తరహాలో కొట్టేసే ప్రయత్నంలో బొక్కబోర్లా పడింది. గతంలో బీఆర్ఎస్ పార్టీతో అంట కాగిన ఆ సంస్థ అధికారంలోకి రావడంతోనే కాంగ్రెస్ పార్టీ పెద్దలను బుట్టలో వేసుకుని వేల కోట్ల ప్రభుత్వ భూమిలో ఆకాశ హర్మ్యాలను కట్టేందుకు స్కెచ్ గీసింది.**

విశాలభారతి, హైదరాబాద్ :

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఖాజాగూడ గ్రామ శివారులో ని సర్వేనెంబర్ 27లో సుమారు 64.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. 195455 ఖాస్రా పహాణీతోపాటు 195960 వరకు రెవెన్యూ రికార్డుల్లో ఈ భూమి ప్రభుత్వ అధీనంలోనే ఉండే పోరంబోకు భూములనీ పేర్కొంది. అప్పటి నుంచి జిల్లా శేరిలింగం పల్లి మండలం ఖాజాగూడ హైదరాబాద్ వెస్ట్ సిటీలో అత్యంత విలువైన ప్రాంతం. ఆ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 27లో సుమారు 64.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. 195455 ఖాస్రా పహాణీతోపాటు 195960 సంవత్సరపు రెవెన్యూ రికార్డుల్లో ఈ భూమి పోరంబోకుగా పేర్కొని ఉన్నది. 2018 వరకు ధరణిలోనూ అదే విధంగా రికార్డుల్లోకి ఎక్కింది. ఈ భూమిని 22(ఏ) కింద నిషేధిత జాబితాలో పెట్టి, రిజిస్ట్రేషన్లు జరగకుండా అప్పటి ప్రభుత్వం నియంత్రించింది. అయితే 195455 ఖాస్రా పహాణీతో పాటు తదుపరి రికార్డుల్లోనూ ఇది పోరంబోకుగానే ఉండగా... ఇందులో 27.18 ఎకరాల భూమికి తామే వారసులమని కోర్టుకెక్కారు. 1960 వరకు ఈ భూముల రికార్డులతో తమ పూర్వీకుల పేర్లు ఉన్నాయని, 1961లోనే పోరంబోకుగా మారిందని వాదించారు. ఈ వివాదం 1986లో ప్రభుత్వాన్ని కూడా హైకోర్టు ఆదేశించింది. ఆ తర్వాత తమ రికార్డులను మార్చాలని వారసుల విజ్ఞప్తిని 1991లో జాయింట్ కలెక్టర్ తిరస్కరించారు. దీనిపై వారు మరోసారి ల్యాండ్ అండ్ సర్వే రికార్డుల కమిషనర్‌కు అప్పీల్ చేసుకున్నారు. 1995లో డీఆర్వో రికార్డులను తమ పేరిట మార్చారంటూ సర్క్యులర్ నెంబర్. డి1/6770/93 ఆధారంగా ఆ భూమిని 1995లో ఐదు గురికి విక్రయించారు. ఆ ఐదుగురు ఆ భూమిని ప్లాట్లుగా విభజించి 2001 వరకు విక్రయాలు జరగాయి. అప్పుడు కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులంతా కలిసి బేవర్లీహిల్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సోసైటీ ఏర్పడగా... 2019లో ఈ సభ్యులు వంశీరాం బిల్డర్స్ అనుబంధ సంస్థ అయిన సోహిని ఎల్ఎల్పీ బిల్డర్స్‌కు డెవలప్‌మెంట్ తో జీపీఏ హక్కులను ఇస్తూ ఒప్పందం చేసుకున్నారు. ఇలా వివాదస్పదన భూమిలోకి వంశీరాం బిల్డర్స్ ఎంట్రీ ఇచ్చింది. ఇక్కడి నుంచి ఒక్కో చిక్కుముడిని విప్పుకుంటూ అందిన కాడికి దోచుకునే ప్రయత్నాలకు తెర లేపింది. అలా బీఆర్ఎస్ హయాంలో తీసుకువచ్చిన ధరణిలోనూ 2018 వరకు ప్రభుత్వ భూమిగా నోటిపై చేసి ఉంటే... ఒక్కసారిగా ఆ భూమిలో భారీ భవంతులు నిర్మించుకునేందుకు జీహెచ్ఎంసీ అనుమతులు కూడా తీసుకువచ్చారు.

### అవినీతి తుట్టను కదిలించిన అనిరుధ్ రెడ్డి...



**వేల కోట్ల ప్రభుత్వ భూమిని కాజేసే క్రమంలో సమీపంలో ఉండే కొత్త కుంటను అన్యాక్రాంతం చేశారంటూ, అసలు విషయం పక్క దారి పట్టించేలా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో అవినీతి తుట్టలో కదిలిక వచ్చింది. కలుగులో ఉన్న ఎలుకను బయటకు తెచ్చే క్రమంలో పొగబెడితే... అసలు విషయం బయటకు వచ్చింది. దీంతో అప్పటివరకు వేల కోట్ల భూమిని ఓ నిర్మాణ సంస్థకు బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టబెట్టిందని చేసిన వ్యాఖ్యలకు బలం లేకుండా పోయింది. అయితే ఈ విషయాన్ని తవ్విన కొద్ది... అసలు కారకులు కాంగ్రెస్ బడా నేతలేనని తెలిసి, సదరు ఎమ్మెల్యే నోరు మూసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పటివరకు కొత్తకుంట చెరువును కబ్జా చేసిన వంశీరాం బిల్డర్స్ సంస్థ భారీ ప్రాజెక్టును చేపడుతుందని గుసగుసల నుంచి మొదలైన వ్యవహారం పక్కకు జరిగి అదీ ప్రభుత్వ భూమి అంటూ నిప్పలాంటి నిజాలు బయటకు వచ్చింది.**

### ప్రభుత్వ భూమిలో అనుమతులేలా?

ధరణిలో ప్రభుత్వ భూమి అని 2018 వరకు పేర్కొని ఉండగా... ఆ భూమిలోకి అడుగు పెట్టిన వంశీరాం నిర్మాణ సంస్థ చిక్కుముళ్లను విప్పడం మొదలుపెట్టింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోనే ఓ ఉన్నతాధికారి నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ (డీనోటిఫై) ఉత్తర్వులు (ఈ1/2970/2022) ఇచ్చారు. ఆయన సాయంతో 2022లోనే హైరైజ్ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు కోరుతూ జీహెచ్ఎంసీకి దరఖాస్తు చేసుకుంటే, 2023 మార్చిలో అధికారులు అనుమతులను మంజూరు చేశారు. అయితే ఆ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం, వంశీరాం బిల్డర్స్ కు మధ్య జరిగిన లావాదేవీల్లో వచ్చిన భేధాభిప్రాయాలతో ఈ విషయంలో అప్పటి బీఆర్ఎస్ పెద్దల చెవిన పడటం ఈ లావాదేవీలను తిరస్కరించింది. మరోసారి ఆ భూములన్నీ ప్రభుత్వ భూములుగా నిర్ధారిస్తూ, రిజిస్ట్రేషన్లకు ఆస్కారం లేకుండా నిషేధిత జాబితాలో చేర్చింది. దీంతో అప్పటికే తీసుకున్న అనుమతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది.

### కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో... మళ్లీ కదలికలు...

కేసీఆర్ ప్రభుత్వం ఎదురైన ఇబ్బందుల నుంచి బయటపడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే ఆ సంస్థ పావులు కదపడం మొదలుపెట్టింది. అప్పటి వరకు నోరు తెరని సంస్థ...ఏకం వేల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆమాంతం మింగేసేలా నోరు తెరిచింది. సర్కారు భూమిని తిరిగి చెరబట్టేందుకు
కోట్లు విలువ చేసే హైరైజ్ ప్రాజెక్టును పట్టాలెక్కించింది. ఇందులో భాగంగానే అనేక మార్గాల్లో తమ మార్గాన్ని సుగమం చేసుకునేలా బిగ్ డీల్ సెట్ చేసుకున్నది. దాదాపు 5.9 మిలియన్ చదరపు అడుగుల భారీ ప్రాజెక్టు చేపట్టేలా వేసిన స్కెచ్‌ను పకడ్బంధీగా ఆచరణలోకి తీసుకువచ్చింది. 27 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో నుంచి తొలగించడం, రెవెన్యూ రికార్డుల్లో పట్టా భూమిగా పేర్కొనడం, ఆ వెంటనే అనుమతులు ఇస్తే దాదాపు రూ. 300 కోట్లు ఓ మంత్రికి అప్పగించేందుకు ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలోనే నిషేధిత జాబితా నుంచి తొలగించడంతో హాట్ కేకులాంటి ఐటీ కారిడార్‌లో వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై మరోసారి సదరు సంస్థకు అవకాశం దక్కింది. అలా వివాదస్పద భూమిలో అడుగు పెట్టి... ఏకంగా అతి తక్కువ పెట్టుబడితో వేల కోట్ల ప్రాజెక్టులకు అధిపతులయ్యే క్రమంలో... అసలు విషయం బట్టబయలు కావడంతో ఇప్పుడు తల దాచుకునే పరిస్థితి నెలకొని ఉంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
23.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## మృతుని కుటుంబా న్ని పరామర్శించిన గిరిధర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:**
నూతనకల్ మండలంలోని తాళ్లాసింగారం గ్రామంలో మాజీ ఎంపిటిసి తండు శ్రీనివాస్ రేణుక, తండు యాదగిరి తండ్రి తండు సూరయ్య ఇటీవల మృతి చెందగా చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తండు సత్య నారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పల్స లింగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటంగి లింగయ్య, ఆశీ రెడ్డి, చిత్తలూరి నారాయణ,మాజీ ఎంపీటీసీ బండపల్లి సాగర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, జటంగి సౌనయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు జటంగి గణేష్ యాదవ్, జటంగి సింగం పుల్లయ్య, మరికంటి ప్రవీణ్,మూడ్ మోహన్ నాయక్, మరికంటి అశోక్, తండు మధు, జటంగి మహేష్, దీకొండ జాను తదితరులు పాల్గొన్నారు

## స్పీకర్ ను కలిసిన టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు



**హైదరాబాద్,విశాలభారతి:**
అసెంబ్లీలో టీఎన్జీవోల కేంద్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్.ఎం హుస్సేన్ ముజీబ్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించారు. తరువాత త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలన్నీ పరిష్కరిస్తామని స్పీకర్ హామీ ఇచ్చినందుకు టీఎన్జీవో సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్యాంపస్ స్వేచ్ఛ హక్కులను హరించొద్దు

- **ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠిక పఠనం**
- **నేడు ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్ మూవీ ప్రదర్శన**



**విశాలభారతి, ఓయూ:**
ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల భావ ప్రకటన స్వేచ్ఛ, పోరాడే హక్కులను హరిస్తున్న సర్కులర్ వ్యతిరేకిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి భారత రాజ్యాంగ పీఠికను పఠనం చేశారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 19( ఏ )ద్వారా బావ ప్రకటన స్వేచ్ఛ హక్కును హామీ ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ యాజమాన్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్బంధ క్యాంపులుగా మార్చుతుందని ఆరోపించారు.ఇలాంటి సర్కులర్ ను రాష్ట్రంలోని ప్రజలందరూ వ్యతిరేకించాలి. విద్యార్థుల పట్ల నిరంకుశంక వ్యవహరిస్తూ ఎలాంటి అనుమతి లేకుండా వర్సిటీలో ప్రవేశిస్తూ విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేస్తున్న పోలీసుల తీరును, యూనివర్సిటీ పాలనలో వారి జోక్యాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. 23న, ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన, సాయంత్రం ఆర్ట్స్ కళాశాల ముందు ధి లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్ మూవీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అర్ ఎల్ మూర్తి, ఓయూ అధ్యక్షులు ఉదయ్,ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి సత్య,సహాయ కార్యదర్శి ఉదయ్, పి డి ఎస్ యు జాతీయ నాయకులు మహేష్,రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి అనిల్, విజృంభణ రాష్ట్ర కార్యదర్శి విజయ్ పి డి ఎస్ యు హైదరాబాద్ అధ్యక్షులు మంద నవీన్,కార్యదర్శి శ్రీనివాస్, పి ఎస్ యు కార్యదర్శి కోట ఆనందరావు, ఓయూ నాయకులు ఆసిఫ్,అజయ్,సతీష్, మౌనిక, రాజేష్, రవి, గౌతమ్ పాల్గొన్నారు.



## భద్రాద్రి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

- **సుమారు 121.41కేజీల గంజాయి పట్టుకున్న బూర్గంపాడు పోలీసులు**
- **పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.60లక్షల**

**మణుగూరు, విశాలభారతి:**
అక్రమంగా భారీ మొత్తంలో తరలిస్తున్న నిషేధిత గంజాయి పోలీసు అధికారులకు పట్టుబడిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో చోటుచేసుకుంది. శనివారం బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సతీష్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల శివారు సమ్మక్క సారక్క గద్దల వద్ద ఎస్సై రాజేష్ తన సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో అటుగా వస్తూ అనుమానాస్పదంగా కనిపించిన టిఎస్ 08 జే క్యూ 2960 నెంబర్ గల బెలూన్ కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు విచారించగా వారు

**వాంకుడోతు సాయి కుమార్, పెదముత్యం వంశీ**
అను వ్యక్తులు కారులో నిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లుగా తెలిసిందని వెల్లడించారు. అంతే కాకుండా గతంలో పాత గంజాయి కేసులలో ఉన్న 1) ఎస్కే. మున్వర్, 2) రమేష్ @ రమ్మి 3) కత్వాల సురేష్ 4) జగదీశ్ @ జగ్గు, 5. వాంకుడోతు సాయి కుమార్ లు కలసి మల్లీ గంజాయి వ్యాపారం చెయ్యాలి అనుకోని సోలాపూర్ కు చెందినా వాంకుడోతు సాయి కుమార్ బాబాయ్ అయిన వాంకుడోతు సురేష్ తో గంజాయిని ఇల్లందు క్రాస్ రోడ్ దగ్గర ఇచ్చు విధంగా ఒప్పందం కుదుర్చుకున్నట్లుగా వెల్లడైందని తెలిపారు.



## స్వయంపాలనతో నాయకత్వ లక్షణాలు పెంపు

- **సౌమ్య విద్యామందిర్ ఏపూర్ లో ఉత్సాహంగా స్వయం పరిపాలన**
- **విద్యార్థులే గురువులు, అధికారులు, పాలకులుగా**

**చిట్యాల, విశాలభారతి:**
బాల్యదశలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి స్వయంపాలన అలంబనగా నిలుస్తోందని ఎస్.వి.ఎం పాఠశాల కరస్పాండెంట్ తాటి సోమలింగం, ప్రిన్సిపల్ బొడిగె రవీందర్ పేర్కొన్నారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ (ఎస్.వి.ఎం) పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకరోజు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులుగా తమ హావభావాలతో అలరించారు. కరస్పాండెంట్ గా బచ్చగోని రితిక, ప్రిన్సిపల్ గా పాలెం భూమిక, జిల్లా పాలనాధికారిగా సురిగి హేమల్, విద్యాశాఖ మంత్రిగా తర్ర ఉదయ్, పంతంగి లాస్య, ఎమ్మెల్యేగా బొడిగె ఆకాష్, జడ్పీ చైర్మన్ గా పాలెం అక్షిత, జిల్లా విద్యాధికారిగా సిలివేరు సాహిత్, జిల్లా ఉప విద్యాధికారిగా సురిగి విమల్, మండల విద్యాధికారిగా మునుకుంట్ల జీవన్, ఎంపీడీవోగా కొడతం శ్రావ్య, ఎంపీపీగా ఉమ్మెంతల దీపిక తమ విధులను నిర్వర్తించి పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. ఉపాధ్యాయులుగా అర్చన, రిత్యశ్రీ, రితిక, ఖుషి, పవన్, లోహిత్, నందితారాధ్య, శ్రీహస్వి, శాన్వి, శాన్విక, చైతన్య, తన్వీశ్రీ, హాన్విక, రవీంద్ర తేజ్, ఆరాధ్య, ప్రజ్ఞశ్రీ, ధన్యశ్రీ, శ్రీఖర్, లిఖిత, శ్రీతేజ్, రక్షిత్, బిందు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయులను అనుకరిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిలివేరు నరేష్, ఉమ్మెంతల ఉమాశంకర్, యాకారి యాదయ్య, కోనేటి యాదగిరి, బండ శేఖర్, జవాజి మమత, సుక్క కవిత, చెడుబుద్ధి విష్ణు, మొహమ్మద్ జావేద్, పి. రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## మీ రక్షణ, భద్రత.. మా బాధ్యత

- **జిల్లా ఎస్పీ డా శబరీష్.పి ఐపిఎస్**

1ములుగు జిల్లా, వాజేడు మండలం లోని కోయ వీరాపురం గ్రామాన్ని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ పగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటారని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని, వారి చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడంవల్ల వారితోపాటు జైలు పాలు కావాల్సివస్తుందని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసి వస్తుందని, దానివల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు, మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్ , వెంకటాపురం సిఐ కుమార్, ఎస్ఐ లు రాజ్ కుమార్, తిరుపతి, సివిల్ మరియు సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## హమాలీలకు శ్రమకు తగిన వేతనం చెల్లించాలి

- **సిపిఎం రాష్ట్ర సభ్యులు ముత్యాల యాదిరెడ్డి**

**పెద్ద అంబర్పేట్ , విశాలభారతి:**
అబ్దుల్లాపూర్మెట్ మండలం బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ లో పనిచేస్తున్న హమాలీలకు శ్రమకు తగిన వేతనాలను చెల్లించలని సిపిఎం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన యాదిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యను పరిష్కరించాలని, లోడింగ్ అన్లోడింగ్, శ్రమకు తగ్గట్టుగా, వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,(గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ ఇన్చార్జి ) అజ్మీరా హరి సింగ్ నాయక్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి చిన్న గౌడ్, షరీఫ్, పోశయ్య, శంకర్ నాయక్, ధూపం నిరంజన్, మల్లేష్ ఇమ్రాన్, పాల్గొన్నారు



## ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి జయంతి ఉత్సవాలు

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హోటల్ హైవే 9 లో భారత మాజీ భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు మున్సిపల్ అధ్యక్షురాలు దారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచారు.ఈ సందర్భంగా అటల్ బిహారీ వాజ్పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో గ్రామీణ సడక్ యోజన పథకం ప్రవేశపెట్టినారు. అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అటల్ జి మౌలిక వసతుల కల్పనలో తనదైన ముద్ర వేశారని భారత్ ను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఆయన ఎనలేని కృషి చేశారని అయన అన్నారు. అదేవిధంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ వల్ల భారత్ పలు విధాల అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ మన భారత మాజీ ప్రధాని అటల్ జి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించాని కొనియాడారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ మాట్లాడుతూ దేశ ప్రజలకు ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించాని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి ,కాసుల వెంకటేశం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్ ,బత్తుల జంగయ్య గౌడ్, చిలుకని మల్లేశం యాదవ్, పాలకూరల జంగయ్య గౌడ్,సాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**చౌటుప్పల్, విశాలభారతి:**
మా 30 ఏళ్ల కల ఎస్సీ వర్గీకరణ చేపట్టినందుకు అత్యంత వెనుకబడిన మా 15 కులాలను గ్రూప్ ఎ లో చేర్చినందుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలంగాణ బేడ బుడగ జంగాల హక్కుల దండు చౌటుప్పల మండల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి హనుమంతు ఆదేశాల మేరకు గౌరవ శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి దామోదర్ రాజా నరసయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంగం జిల్లా అధ్యక్షులు రేవల్ల చంద్రయ్య మండల కమిటీ అధ్యక్షులు తూర్పాటి శంకర్ ప్రధాన కార్యదర్శి పస్తం యాదయ్య, టి దశరథ, ఎస్ సుదర్శన్పి,గంగ రాములు,కే భుజంగము, పి మహంకాళి ఆర్ లింగస్వామి, పి యాదయ్య, టి జంగయ్య, టి యాదయ్య, పి వెంకటేష్, ఈ నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్స్ అందజేత

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండల కేంద్రం ఆరెగూడెం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రెడ్డి బావి గ్రామానికి చెందిన యువకులు కొత్త వెంకట యాదవ్ ఆధ్వర్యంలో ఆరెగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త వెంకట్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం సాధన కోసం బ్రిటిష్ వార్త అనేక పోరాటాలు చేశారని, పిన్నవయసులోనే భగత్ సింగ్ మృతి చెందారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఆయన స్వాతంత్ర పోరాట శైలి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. విద్యార్థులు పది వార్షిక పరీక్షల్లో చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొత్త వెంకట యాదవ్, పిశాచి శేఖర్ రెడ్డి, నూకల చంద్రశేఖర్ యాదవ్, నూకల సాయి యాదవ్, నూకల శివ యాదవ్, నందగిరి శ్రావణ్, నందగిరి మదన్, నందగిరి కార్తీక్, నందగిరి ప్రేమ్, ఉయ్యాల సచిన్, జొక్కల సాయి, తేజ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
23.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# కూరగాయల సాగు... లాభాలు బాగు

- సాగు సులభం .. ఖర్చు స్వల్పం
- తీగ జాతి మొక్కల సాగుతో అధిక లాభాలు
- వ్యవసాయం ,ఉద్యాన పట్టు పరిశ్రమ ,మరియు అనుబంధ శాఖలపై రైతులతో అధికారుల సమావేశం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

వ్యవసాయ శాఖ అధికారులు పంటల సాగుపై వివిధ గ్రామాల్లో తిరిగి రైతులకు అవగాహన కల్పించారు. యాచారం మండలంలోని గడ్డమల్లాయ్య గుడ లో శనివారం పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. వ్యవసాయం,ఉద్యాన పట్టు పరిశ్రమ,మరియు అనుబంధ శాఖల రైతు సంక్షేమ పథకాలు ప్రత్యేకించి మోడల్ క్లస్టర్ కూరగాయల సాగు పథకాలు లబ్ధి కోసం లబ్ధిదారుల దరఖాస్తుల కోసం ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గడ్డ మళ్ళాయ్య గూడ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తీగజాతి కూరగాయలతో అధిక దిగుబడి వస్తుందనీ అధికారులు , డ్రిప్ మరియు తీగ జాతి మొక్కల సాగు కోసం పెట్టే వాటికి సబ్సిడీ ఇవ్వాలని కోరారు. అనంతరం జిల్లా హార్టికల్చర్ అధికారి సురేష్ మాట్లాడుతూ తీగజాతి కూరగాయల సాగుకు ప్రస్తుత సమయం అనుకూలమని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. చిన్న చిన్న మెళకువలు, సరైన యాజమాన్య పద్ధతులు అవలంబిస్తే అధిక లాభాలు గడించవచ్చని చెప్పారు. పందిర్లపై సాగు చేస్తే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. తీగ జాతి కూరగాయలైన సొర, బీర, కాకర, దోస, పొట్ల, దొండ సాగులో అవలంబించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు హరి వెంకట ప్రసాద్ , రీజనల్ అధికారి జ్యోతిర్మయి , ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి శోభారాణి , ఏఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదంలో అడిషనల్ డీసీపీ దుర్మరణం

- స్పాట్ లోనే మృతి చెందిన నందీశ్వర్ బాబ్జి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**



రోడ్డు ప్రమాదంలో తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ లోని రాచకొండ కమిషనరేట్ పరిధిలో కంట్రోల్ రూమ్ లో అడిషనల్ డిసిపిగా విధులు నిర్వహిస్తున్న నందీశ్వర్ బాబ్జి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మైత్రి కుట్టీర్ లక్ష్మారెడ్డి పాలెం పెద్ద అంబర్పేట కు చెందిన టి.ఎం నందీశ్వర్ బాబ్జి తండ్రి సాంబ శివ రావు వయస్సు 56సంవత్సరాలు రాచకొండ కమిషనరేట్ పరిధిలో కంట్రోల్ రూమ్ నందు అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు,ప్రతిరోజు లాగే శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో తన నివాసం మైత్రికుట్టీర్ నుండి వాకింగ్ నిమిత్తం లక్ష్మారెడ్డి పాలెం లోని ఎన్.హెచ్ 65 హైవే వద్ద గల హనుమాన్ టెంపుల్ వద్ద సుమారు 4:30 సమయంలో హైవే దాటుతుండగా అట్టి సమయంలో విజయవాడ వైపు నుండి ఎల్బీనగర్ వైపుకు వస్తున్న నూజివీడు డిపోకు చెందిన ఏపీఎస్ ఆర్టీసీ బస్సు నెంబర్ ఏపీ 39 వి ఏ 9563 గల బస్సు డ్రైవర్ కొంగర కిరణ్ కుమార్ అతివేగంగా మరియు అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి బాబ్జి ని ఢీకొట్టగా బాబ్జి తలకు తీవ్ర గాయాలు కావడంతో స్పాట్లోనే మృతి చెందినట్లు తెలిపారు, బాబ్జి కి చేతులకు కాలికి బలమైన గాయాలు కావడం వల్ల బాబ్జి అక్కడికక్కడే చనిపోయినట్లుగా, బాబ్జి భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నాగరాజు గౌడ్ వెల్లడించారు

# చల్ల శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో బారి చేరికలు

**గరిడేపల్లి, విశాలభారతి:**



దేశాన్ని ప్రగతి పథంపై పరుగులు పెట్టిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ పాలన, బిజెపి సిద్ధాంతాలు నచ్చి హుజుర్నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం, రాయినిగూడెం గ్రామం నుండి కాంపాటి రాజు, కంపాటి లీల, కడప చంద్రకళ, సైదులు, రాములు, రామచంద్రయ్య, సుశీల, బాలు, అరుణ్ కుమార్, సంపత్, సంతోష్, మహేష్, సునీత సుమారు 60 కుటుంబాల నుండి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలోకి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు పోకల వెంకటేశ్వర్లు, జెనెగల శ్రీనివాసు, చిత్తలూరు సోమయ్య, సుందర రమేష్, సాగర్ రెడ్డి, మన్నెం మట్టారెడ్డి, మలిగంటి శ్రీను, రాధాకృష్ణ, గంగాధర్, బుడిగ వెంకన్న, జనార్దన్ రెడ్డి, తాళ్ల నరేష్, నర్సింగ్ వినయ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ దేవాలయానికి
# మైక్ సెట్ బహుకరణ

**చౌటుప్పల్, విశాలభారతి:**



పట్టణ కేంద్రంలోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయానికి చిలువేరు మంగయ్య, సుశీలమ్మ( మణికంఠ మిల్క్ సెంటర్) వారు మైక్ సెట్ ను బహుకరిచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా వస్తువులను దేవాలయ కమిటీ అధ్యక్షులు సందగళ్ళ సతీష్ గౌడ్ కి అందజెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు సందగల్ల సతీష్ గౌడ్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మన ఊరు మన దేవాలయం అని ఇలా అందరూ గుడిలకు తగిన రీతిలో సహకరిస్తూ మన సంప్రదాయాలను నిధి ని కాపాడి భవిష్యత్ తరాలకు అందజేయాలని కోరుకుంటున్నాను అని ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి శ్రీధర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డివిజన్ లోని రంగానాయకుల గుట్టలో నవజీవన్ రెడ్డి పర్యటన

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు నేడు మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ లోని రంగా నాయకుల గుట్ట లో పర్యటించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి రంగా నాయకుల గుట్ట లోని సమస్యలు మరియు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలను బస్తీ వాసులని అడిగి తెలుసుకున్నారు. బస్తిలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమ కార్యకర్తల ద్వారా సమాచారం అందించాలని కార్పొరేటర్ బస్తీ వాసులకు తెలిపారు. ఈ పర్యటనలో బీజేపీ నాయకులు మొగులయ్య, బస్తీ వాసులు శేఖర్ గౌడ్,చెన్నయ్య ,యాదయ్య, కరన్నా మరియు తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు అదనపు రుణాలు అవసరం

- మంజూరుకు ఒప్పుకున్న బ్యాంకర్లు.
- రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.
- తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు.
- రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగేభాస్కర్

**విశాలభారతి,ఎల్కతుర్తి:**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ శుక్రవారం నిర్వహించిన హనుమకొండ వరంగల్ న్యాయ సేవాధికారుల కార్యదర్శి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి హింగే భాస్కర్ మాట్లాడారు. రైతులకు పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్న నేపథ్యంలో వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ హైకోర్టులో తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు ప్రజా ప్రయోజన వాజ్యం వేశారు. దానికి సంబంధించినటువంటి హైకోర్టు హనుమకొండలోని న్యాయ సేవా సదన్ లో హనుమకొండ,వరంగల్ న్యాయ సేవాధికారుల కార్యదర్శుల సమక్షంలో బ్యాంకర్లు,రెవెన్యూ అధికారులు,వ్యవసాయ అధికారులు,రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమకొండ మరియు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు సీనియర్ జడ్జ్ కాస్మొ దేశ పాండే , ఏం.సాయి కుమార్ లు మాట్లాడుతూ. బ్యాంకుల నుంచి పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్నటువంటి రైతులు రుణ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులందరూ ప్రైవేటు అప్పులు తీర్చుకోవడానికి రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు సైతం ఒప్పుకున్నారని తెలిపారు. తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రైవేట్ అప్పుల బాధతో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే వారి బ్యాంకులలో అప్పు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికల కిషన్ రావు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, రైతులు కోదటి మాధవ రావు. తిరుపతి, రాజు, బాబురావు, సీఫా కోఆర్డినేటర్ తోకల ఆదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ మేనేజర్ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి రవికుమార్, వివిధ గ్రామాల రైతులు వంకే రాజు, నాగూర్ల వాజీరు, రాజీరు, సురావు బాపూరావు ,కోడెపాక సారయ్య ,రైతులతో పాటు,వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా లా కాలేజ్ ముగిసిన డుసిముస్ 2025

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.
- విజేతలకు బహుమతుల ప్రధానం

**విశాలభారతి,ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా విద్యార్థుల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న డుసీమస్ 2025 ముగింపు కార్యక్రమం శనివారం సాయంత్రం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా విద్యార్థులు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ సుజాయ్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొ. కుమార్, అడ్వొకేట్ జనరల్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఎ. సుదర్శన్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా ఆడిషినల్ అడ్వొకేట్ జనరల్ ఫర్ ధ స్టేట్ ఆఫ్ తెలుగు మొహ్మద్ ఇమ్రాన్ ఖాన్ లు కార్యక్రమంలో ప్రసంగించారు. ఓయూ న్యాయ విద్యార్థులు నేడు దేశంలో వివిధ న్యాయ పరమైన సేవాలు అందజేస్తున్నారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న, అభ్యశించిన విద్యార్థులు ఎన్నో రంగాల్లో రాణిస్తున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ యం ఎల్ సి ,పూర్వ విద్యార్థి రామచందర్ రావు, న్యాయ కళాశాల ప్రొపెసర్స్ ప్రొ. జిబి.రెడ్డి , ప్రొ. వెంకటేశ్వర్లు , ప్రొ. రాం ప్రసాద్, ప్రొ. విజయ లక్ష్మీ ,ప్రొ. రాధిక , మరియు ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.




# అలరించిన ఆకృతి 2025

- ఆకృతి ఈవెంట్స్ తో నాయకత్వ లక్షణాలు.
- ఫైబర్ గ్రీడ్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డెరైక్టర్ పి.వేణు ప్రసాద్

**విశాలభారతి, ఓయూ:**

ఓయూ ఇంజనీరింగ్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఆకృతి 2025 శనివారం రాత్రి విద్యార్థుల ఫ్లాష్ మబ్ తో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా తెలంగాణ ఫైబర్ గ్రీడ్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డెరైక్టర్ పి.వేణు ప్రసాద్,మాట్లాడుతూ. ఇలాంటి సింపోజియలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించే అవకాశాలు ఉన్నాయి అన్నారు.విద్యార్థులకి తరగతి గది విద్యా తో పాటుగా ఇలాంటి ఈవెంట్స్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు.విభాగం హెడ్ ప్రొ. డి.రామకృష్ణ మాట్లాడుతూ. కార్యక్రమనికి చేయూత ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఎంతగానో శ్రమించి ఈ ఈవెంట్ ను గొప్పగా నిర్వహించరని ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ. చంద్రశేఖర్, ఫ్యాకల్టీ అడ్వైజర్ డా.యం.శ్యామ్ సుందర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.



## విదేశీ విద్యకు నిధుల
# మంజూరు హర్షనీయం

**తొర్రూరు, విశాలభారతి:**

బ్రాహ్మణ విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యా నిధులు మంజూరు చేయడం హర్షనీయమని బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యకు నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.నిధుల మంజూరీకై రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపి మంజూరీకి కృషిచేసిన వింజమూరి సుధాకర్ ను బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ.విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థుల కోసం 202526సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని, 202425లో రూ.50 కోట్లు కేటాయించగా రూ.40 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ పథకం ద్వారా బ్రాహ్మణ విద్యార్థులు గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు బోధన రుసుము (ట్యూషన్‌ఫీజు)పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, నాయకులు అలహరి శ్యాం సుందర్, గోవర్ధనం రాము, ఓలేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## బాల వికాస ఆధ్వర్యంలో
# నీటి దినోత్సవం వేడుకలు

**తొర్రూరు, విశాలభారతి:**

బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని హరిపిరాల పాఠశాలలలో విద్యార్థులకు నీటి సంరక్షణ పై అవగాహన కల్పించి ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధి పి. సుజాత మాట్లాడుతూ బాలవికాస సంస్థ గత 30 సంవత్సరాలుగా నీటి వనరుల సంరక్షణ కార్యక్రమాలను చేస్తూ, నీటి ప్రాముఖ్యతపై అన్ని వర్గాల్లో అవగాహన పెంచుతుందన్నారు. నీటి సంరక్షణ కోసం ర్యాలీలు, మానవహారాలు నిర్వహిస్తుందన్నారు. జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కె.సుధాకరాచారి. పిఎస్ హెచ్ఎం దుర్గయ్యలు మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలని, నీరు సకల జీవులకు జీవనాధారమని అన్నారు. ఇంటి ఆవరణలో ఇంటి గుంతలను ఏర్పాటు చేసుకొని ప్రతి నీటి బొట్టును బంధించాలన్నారు. ప్రతి ఒక్కరూ జల సంరక్షణకై ముందుకు సాగాలని కోరారు. నీటి సంరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ, ఎం.సరిత, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్ బాల వికాస మహిళలు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

ఆదివారం,
23.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily






## భూమి మాదే, గుడి మాదే, గుడికి వెళ్లే దారి మాదే

- **రేణుకా ఎల్లమ్మ గుడిని ఆక్రమించిన ప్రబుద్ధులు**

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని రత్నగిరి గ్రామంలో సర్వే నంబర్ 3 లో 0.08 గుంటల భూమిని 2000 సం.లో గౌడ సంఘం కొనుగోలు చేసింది. 2010 లో గౌడ్ అన్నల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ గుడిని నిర్మించారు. అట్టి భూమిని రంపిస సదాశివరావు అతని కుమారులు ప్రవీణ్, నవీన్, రంపిస రవీందర్రావు, రాజేశ్వరరావు లు దౌర్జన్యంతో భూమి మాదే, గుడి మాదే, మొత్తం మాదేనంటూ దారిలో చెట్లను అడ్డంగా నరికి వేశారు. ఇట్టి భూమి 25 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి, 15 సంవత్సరాల క్రితం గుడి నిర్మాణం చేసిన అనంతరం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవడం దారుణమని గౌడ సంఘం నాయకులు వాపోతున్నారు. ఈ మొత్తం భూమి గౌడ సంఘానికి చెందినదని, మండల తాసిల్దార్, ఎస్సై, గ్రామ స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శులకు వివరిస్తూ గౌడ సంఘానికి న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు.

## పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తులు అమ్మవద్దు

- **బహిరంగంగా మద్యం, సిగరెట్ తాగితే చట్టపరమైన చర్యలు తప్పవు.**
- **నిషేధిత గుట్కా అమ్మవద్దు.**
- **ఇలాంటివి చూసి పిల్లలు కూడా నేర్చుకునే అవకాశం ఉన్నది.**
- **ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత ఉండాలి.**
- **కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**




**సూర్యాపేట,విశాలభారతి:**

బహిరంగంగా మద్యం తాగడం, ధూమపానం (సిగరెట్) చేయడం, ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మడం, లాంటివి చట్టరీత్య నేరం అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపినారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచామని, అక్రమ సిట్టింగ్ లు, బహిరంగంగా మద్యం తాగడం, సిగరెట్ తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మకాలు చేయవద్దని, ఇలాంటి వాటికి పిల్లలు అలవాటు పడి తప్పుడు మార్గం లోకి వెళ్ళే అవకాశం ఉన్నదని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని, ఇలాంటివి బహిరంగంగా చేయడం మానుకోవాలని అన్నారు. బహిరంగంగా మద్యం తాగడం ఎదుటివారికి ఇబ్బంది కరంగా ఉంటుందని, ఇలాంటివి చేయడం బాధ్యతగల పౌరుల లక్షణం కాదు అన్నారు. పట్టణ న్యూసెన్స్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తుల లాంటి మత్తు పదార్థాలను అమ్మవద్దని హెచ్చరించారు. వీటి వల్ల పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నదని, పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది అని గుర్తు చేశారు.

## ఉత్తమ విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**ఆమనగల్లు,విశాలభారతి:**



ఆమనగల్లు మండలంలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మేమున్నాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాఘవేందర్ గౌడ్ శుభవార్త తెలిపారు. ఆమనగల్లు లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మండల మొదటి ర్యాంకు విద్యార్థికి రూ.15,116, రెండోర్యాంకుకు విద్యార్థికి రూ.10,116ల తో పాటు షీల్డ్ అందజేస్తామని మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు బుధవారం తెలిపారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూర్ నగర్ సీఐ గజ్జె చరమంద రాజు విచ్చేస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదివి, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని పిలుపునిచ్చారు.



## అక్రమ రవాణా,చట్టాలపై మహిళలకు అవగాహన

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

భరతమాత మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలపై అవగాహన, సైబర్ ఆధారిత అక్రమ రవాణా, లైంగిక అక్రమ రవాణా చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. గ్రామ సంఘాల వివోఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) లకు, వివో అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఓటి (ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్) పులి సరళ మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఓటీపీలను ఇతరులకు పంపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం దేవానంద్, ములుకనూర్ ఎస్సై సాయిబాబు, అంగన్వాడీ సూపర్వైజర్ సుశీల, సీసీలు కర్ణాకర్, సదానందం, సతీష్, నాగమణి, మండల సమాఖ్య సిబ్బంది నాగరాజు, సంధ్యారాణి పాల్గొన్నారు.

## బైక్ ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి



**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. శుక్రవారం జరిగిన బైక్ యాక్సిడెంట్లో తీవ్రంగా గాయపడిన గబ్బెట లింగయ్య (60) ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. శుక్రవారం బైకుపై వస్తున్న అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి నడుచుకుంటూ వస్తున్న గబ్బెట లింగయ్యను ఢీకొట్టిన ఘటనలో లింగయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడు గబ్బెట రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

# అందాల పోటీలకు పైసలు ఉన్నాయి.. కానీ... సర్పంచుల బిల్లులకు పైసలు లేవా..??

- **పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**
- **రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

**ఆమనగల్లు,విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్రంలో 2019 2024 కాల వ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా మా యొక్క గ్రామపంచాయతీ పరిధిలలో ప్రభుత్వ సూచనలు మరియు ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలు,సిసి రోడ్లు, వీధిలైట్ల నిర్వహణ,మన ఊరు మనబడి, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు,మిషన్ భగీరథ, రైతు వేదిక,వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలోని ఆదర్శవంతమైనగ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దితే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించక మాజీ సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.సొంత డబ్బులు వెచ్చించి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తే ఈరోజు ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయక మాజీ సర్పంచులను ఆర్థిక అస్తిత్వంలో కూడుకునే విధంగా నెట్టేసిందని అన్నారు. ఒక పక్క మాజీ సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలుచేసుకుంటుంటే,మరోపక్క అందాల పోటీలు పెడతామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.ఎన్నికలకు ముందు సర్పంచులు అధైర్య పడొద్దు సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లిస్తామని ఎన్నో సభా వేదికల మీద ప్రకటించిన ప్రభుత్వ పెద్దలు అధికారం దక్కిన తర్వాత సర్పంచులను విస్మరించి రోడ్డున పడేసి రాజకీయ పైశాచికానందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. సొంత గ్రామాలు బాగుండాలని అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే, యాడాదిన్నర కావొస్తున్నా పెండింగ్ బిల్లుల విడుదలకు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకుంటే అందాల పోటీలు నిర్వహించడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రభుత్వాన్ని అడిగారు. అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే, తెచ్చిన అప్పుకు వడ్డీలు కట్టలేక,అసలు తీర్చలేక మాజీ సర్పంచుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వెంటనే ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చిత్తశుద్ధితో సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే రోజులలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్, సులోచన సాయిలు, చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, జోగు వీరయ్య,రామకృష్ణ, మంగళ్ పల్లి నరసింహ, లాయక్ అలీ,రవి,మహేష్,అంజి,నాగార్జున, కుమార్,సురేష్,జంగయ్య,శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ది రాక్షస పాలన

- **బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి**

**చిగురుమామిడి,విశాలభారతి:**



రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయింపు చేస్తానని మాటయిచ్చి కేవలం 7.53 శాతం నిధులు కేటాయించడంపై బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీకి బయలుదేరి వెళ్తున్న చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి పడాల ఆదిత్యను ముందస్తు అరెస్టు చేసి చిగురుమామిడి పోలీసు స్టేషన్లో నిర్బందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యవ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలలో జాప్యం చేస్తూ ప్రశ్నిస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేస్తూ విద్యార్థులు సమస్యలు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు అన్యాయం చేస్తూ సంవత్సరానికి 1లక్ష ఉద్యోగాలు ఇస్తానని చెప్పి గత ప్రభుత్వం నిర్వహించిన పరీక్ష ఫలితాలు విడుదల చేసి కేవలం నియామక పత్రాలు అందజేసి మా కాంగ్రెస్ పాలనలో ఇన్ని ఉద్యోగాలు అన్ని ఉద్యోగాలు ఇచ్చినామని గొప్పలు చెప్పుకుంటున్న అన్నారు. అబద్దాల కాంగ్రెస్ పార్టీ, పేరుకేమో ప్రజాపాలన పాటిస్తున్నది మాత్రం రాక్షస పాలన ఆరోపించారు.



## మంత్రిని కలిసిన ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**విశాలభారతి,ఎల్కతుర్తి:**

హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో హుస్నాబాద్ శాసనసభ సభ్యులు బీసీ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఎల్కతుర్తి మండల నేతలు కలిశారు. ఎస్సీ, బీసీ కాంగ్రెస్ పార్టీ నేతలు శాసనసభలో శాస్త్రీయబద్ధంగా బీసీలకు విద్య ,ఉద్యోగం, రాజకీయాలలో42% రిజర్వేషన్లు, ఎస్సీలను ఏబిసి కేటగిరీలుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ బిల్లు శాసన సభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సందర్భంగా హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ లో బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపామని పేర్కొన్నారు. ఎల్కతుర్తి మండల ఎస్సీ బీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్ పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు గోడిశాల రాజయ్య కట్కూరి గౌతమ్ వల్లభాపూర్ అధ్యక్షులు ఇంద్ర నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కేశవాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర రమేష్ రామకృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్ జిలుగుల మాజీ సర్పంచ్ రావుల రమేష్ ఆరేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సుదర్శన్ మాజీ వార్డ్ సభ్యులు బండి సుధాకర్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నమ్మకమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలి


- **సంధ్య శారీస్ అండ్ మ్యాచింగ్ సెంటర్ ను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి.**

**సూర్యాపేట,విశాలభారతి:**

నాణ్యమైన వస్తువులను విక్రయిస్తూ నమ్మకమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.శనివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డు కాసరబాద్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సంధ్య మ్యాచింగ్ అండ్ శారీ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందాలంటే నాణ్యత ముఖ్యమని నాణ్యమైన వస్తువులను విక్రయించగలిగితే వినియోగదారుల నమ్మకాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, దుకాణ నిర్వాహకురాలు సంధ్య, కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, రెబల్ శ్రీనివాస్, పిడమర్తి ప్రసాద్, పిడమర్తి శంకర్, సైదులు, రవీందర్, విజయ్, హరికృష్ణ తదితరులు ఉన్నారు

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**



హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి వినాయక నగర్ కాలనీ శ్రీ కృష్ణ స్టీల్ ట్రేడర్స్ అనే షాపు వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. వివరాలోకి వెళితే వినాయక నగర్ కాలనీ హయత్ నగర్, శ్రీకృష్ణ స్టీల్ ట్రేడ్స్ అనే షాపు ముందు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి చెందినట్లు వయస్సు సుమారు 50 నుండి 55 సంవత్సరాలు కలిగి ఉన్నాడు. అతని శరీరంపై తెలుపు రంగు బనియన్ మరియు ట్రిక్ బ్లూ కలర్ నిక్కర్ ధరించి అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్స్ పిలిచి చెక్ చేయించగా అతను మృతి చెందినట్లు తెలిపారు. తను మద్యం సేవించి ఉన్నాడని అతనికి ఫిట్స్ వచ్చి చనిపోయినట్లుగా తెలుస్తుందని అన్నారు, శ్రీకృష్ణ స్టీల్స్ షాపు యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
23.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## కడ్తాల్ మేస్త్రీ సంఘ భవన నిర్మాణానికి ఎల్ఎన్ రెడ్డి చేయుత

- 60,000/- రూల, భవన నిర్మాణ సామాగ్రి అందజేసిన ఎల్ఎన్ రెడ్డి

**ఆమనగల్లు,విశాలభారతి:** కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మేస్త్రీ సంఘ భవన నిర్మాణానికి మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ స్థానిక నేతలతో కలిసి భవన నిర్మాణానికి 60,000/ వేల రూపాయల విలువైన భవన సామాగ్రిని మేస్త్రీ సంఘ సభ్యులకు సహాయంగా అందించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్ గారు మరియు ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు 5,00,000/ లక్షల చొప్పున 25,00,000/రూలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేయించినట్లు తెలిపారు. పదవులు శాశ్వతం కాదని మనము చేసే మంచిపనులే ప్రజలలో చిరకాలం ఉండే విధంగా నిలబెడతాయని అన్నారు. ప్రజల కోసం,ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గుప్తా,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ జోగు వీరయ్య,మంగళపల్లి నరసింహ,మాజీ సర్పంచులు హరిచంద్ర నాయక్, సాయిలు, ఉపసర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, వార్డు సభ్యులు రామచంద్రయ్య,మూడ అశోక్,మేస్త్రి సంఘం అధ్యక్షుడు కాలే శ్రీరాములు, బాల్ రాజ్,సభ్యులు మహేష్, జంగయ్య,రాములు, నరసింహ నాయకులు చెగూరి రాములు,వరికుప్పల వెంకటేష్,మూడ రవి,క్యాతిక కుమార్,ముస్లి మహేష్,గుడెపు మహేష్, గురిగళ్ల కృష్ణ, నాగార్జున, సురేష్,కంబాల అంజి,శ్రీను ఎర్రోళ్ల జంగయ్య,రాజు,సురేష్, రాములు,మల్లేష్,జంగయ్య,సైదులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాటయోధుడు భగత్ సింగ్



**ఆమనగల్లు,విశాలభారతి:** స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన పోరాట యోధుడు భగత్ సింగ్ అని డివైఎఫ్ఎస్ఐ నేతలు కొనియాడారు. ఆమనగల్లులో ఆయన వర్ధంతిని డివైఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివ శంకర్ మాట్లాడుతూ..ఆర్థిక, సామాజిక,రాజకీయ అసమానతలు లేని దేశం కావాలని ఆయన చేసిన పోరాటం మరువలేనిదని పేర్కొన్నారు. నాయకులు వినోద్, జయరాం, సునీత, ప్రిన్సిపాల్ చందు నాయక్, లెక్చరర్లు పాల్గొన్నారు

## రైతులకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడిక తీయించాలి

- ఓఎన్ఎమ్ ద్వారా అభివృద్ధి చేయాలి
- పది సంవత్సరాలు కాలువలను పట్టించుకోలేదు
- పాలకుర్తిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి,విశాలభారతి:** పాలకుర్తి నియోజకవర్గం లోని రైతుల పంట పొలాలకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడిక తీత పనులను చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శనివారం జీరో అవరణలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేవాదుల కాలువలను తవ్వి ఏళ్లు గడుస్తున్నప్పటికీ కాలువల్లో ఉన్న పూడికతీతను తొలగించడంలో 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. కాలువల ద్వారా రైతులకు సక్రమంగా సాగునీరు అందించాలని సంకల్పంతో సొంత ఖర్చులతో కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టామని అసెంబ్లీలో వివరించారు. నియోజకవర్గంలోని మరికొన్ని కాలువల్లో పూడికతీత పనులు అలానే ఉన్నాయని ఓఎన్ఎమ్ ద్వారా అభివృద్ధి చేయాలని సూచించారు. పూడికతీత పనులు చేపట్టకుంటే రైతులకు సకాలంలో సాగునీరు అందదని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. 10 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసి చూపిందని వివరించారు. పదేళ్లుగా కాలువల మరమ్మతు పనులు చేసి ఉంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు అసూయ పడుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమ అమలును పోర్చుకోవడం లేదని విమర్శించారు.గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం 40% మిస్ చార్జీలు, 200 కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. పదేళ్ల మంచిని మేము ఎత్తుకెళ్లలేదని, పదేళ్లుగా ప్రజలను విస్మరిస్తేనే ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అధికారంలోకి రావడానికి అవకాశం కల్పించారని తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందించడంతో ఒక్కో మహిళ వ్యాపారవేత్తలుగా వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏదైనా ఒక మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి ప్రయత్నాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోవడంలేదని, విమర్శలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విమర్శలు మాని అభివృద్ధి సంక్షేమ పథకాలకు బాసటగా నిలవాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఇళ్లపై నుండి 11 కెవి విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు..



## పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గట్టి పోలీసుబందోబస్తు

- ప్రశాంత వాతావరణం లో పదవ తరగతి పరీక్షలు
- పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**ఆమనగల్లు, విశాలభారతి :** పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎవరైనా మాస్ కాపీయింగ్ కు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు హెచ్చరించారు.శనివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల పది పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. పది పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గట్టి పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలని, ఆయన పేర్కొన్నారు.

**అమనగల్లు:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో 2వ రోజు 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. శనివారం నిర్వహించిన ఈ పరీక్షల్లో 2 సెంటర్లు ఏర్పాటు చేయగా 537 మంది విద్యార్థులకు గాను, 537 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ పాండు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఆమనగల్లు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**మాడుగుల మండలంలో 100% హాజరు:** మాడుగుల మండల కేంద్రంలోని పదవ తరగతిపరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి శశిధర్ రావు, తహసిల్దార్ సాగర్ సాగర్ లు ఈసందర్భంగా వారు మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లను అధికారులను అడిగితెలుసుకున్నారు. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో పరీక్ష మంది విద్యార్థులకు గాను 100% హాజరైనట్లు ఎంఈఓ సర్దార్ నాయక్ తెలిపారు.



## సమాజ అభివృద్ధికి సువెన్ ఫార్మా సేవలు అభినందనలు

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి.
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.

**సూర్యాపేట,విశాలభారతి:** సమాజ అభివృద్ధిలో భాగంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టై,బెల్ట్, షూలు సువెన్ ఫార్మాస్యూటికల్స్ వారు అందించడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి 6వ వార్డు దాసాయి గూడెంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, షూ, టై, బెల్ట్ లు సువెన్ ఫార్మాస్యూటికల్స్ వారి సహకారంతో అక్షర పౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యను అందించి గ్రామ ప్రజల సహకారంతో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం తీవ్ర కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, హెచ్ ఆర్ హెడ్ వెంకటరమణ, పివి రమణ, ఎంవి రమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు, క్యాప్షన్ మేనేజర్ జీవన్ నాయక్, 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిలుముల సునీల్ రెడ్డి,అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు యాస శృతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్, ఉపాధ్యాయులు విశ్వబాల,నాగమణి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రాంరెడ్డి దామోదర్ రెడ్డి హయాంలోనే పేట మార్కెట్ అభివృద్ధి

- రాష్ట్రంలో రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసిన ఘనత రాంరెడ్డి దామోదర్ రెడ్డిదే.
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,

**సూర్యాపేట,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరుగాంచిన సూర్యాపేట మార్కెట్ ను ట్రాఫిక్ కు దూరంగా ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు చేసిన ఘనత మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డిదే అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ తో పాటు డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరికి దూరంగా ఉన్న మార్కెట్ నేడు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు చేకూరుస్తూ ఫలితాలను అందిస్తుందన్నారు. విశాలమైన స్థలంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేసిన ఘనత మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డిదే అని గుర్తు చేశారు. విశాలమైన మార్కెట్ లో వ్యాపారులు కనకదుర్గమ్మ ఆలయాన్ని నిర్మించుకొని నిత్యం పూజలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ప్రశాంత వాతావరణంలో రైతులకు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మార్కెట్ ను సజావుగా నడుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ, కార్యదర్శి మిర్యాల కొండల్ రావు, ఉపాధ్యక్షులు టీవీ సాగర్,చల్ల సత్యనారాయణ, కందిమల్ల సత్యనారాయణ, ముప్పారపు బాబురావు, మాడుగుల నవీన్ లతో పాటు మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## టిపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా పాలడుగు పరశురాం

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పాలడుగు పరశురాం నియమితులయ్యారు.సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టిపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించినట్లు పరశురాం శనివారం జిల్లా కేంద్రంలో తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీకి సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.పార్టీని నమ్ముకుని పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పిన టీపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాటలు తన నియామకంలో నియమయ్యాయని అన్నారు. అందుకు మహేష్ గౌడ్ కి,సిఎం రేవంత్



రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.అందుకు తనపై ప్రీతం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ సంధర్భంగా తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సహచర మిత్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.



## స్నేహాన్ని మించిన ఆస్తి మరి ఎ ఒకటి లేదు

- రక్తదానం ఒక సామాజిక బాధ్యత
- స్నేహితుని జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**ఆమనగల్లు,విశాలభారతి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జూలూరి రాఘవేందర్ జ్ఞాపకంగా తోటి స్నేహితులు అమనగల్లు మండల కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని రాఘవేందర్ కుటుంబ సభ్యులు, మిత్రులు,మార్కెట్ డైరెక్టర్ కండె పాండు రంగయ్య, మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకులుపాపిశెట్టి రాము, పాల్గొని ప్రారంభించారు. ఆపదలో ఉన్న వారికి అత్యవసర సమయంలో ఆదుకోవడానికి దాతలు ఇచ్చిన రక్తం ఎంతో ఉపయోగకరంగాఉంటుందని,అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పదన్నారు. ఈ ప్రపంచంలో ఈ స్నేహాన్ని మించిన ఆస్తి మరి ఎ ఒకటి లేదని సూచించారు.స్నేహాన్ని గుర్తుగా స్నేహితులు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుఈచేసి తమ స్నేహభావాన్ని చాటుకున్నారని తెలిపారు. స్నేహ విలువను మరొక్కసారి గుర్తు చేసుకున్న వారి స్నేహితులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు జూలూరి రాధ నరసింహ, అక్క బావ రోజా అనంత్, చెల్లి బావ హారిక విక్రాంత్,రామ్మోహన్, రమేష్, శ్యామ్ సుందర్, ఉదయ్, కండె సాయి,అప్పి,మిత్రులు వస్పుల శ్రీకాంత్, రాజేష్, వివేక్,సాయి ప్రసాద్, సాయిరాం, శివా,గిరీష్,నరేందర్,నితిన్,ప్రణీత్,రాజు, చింటూ,శ్రీకాంత్,సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## వెల్జాల పంట పొలాల్లో పందుల బెడద

- ఇబ్బందుల్లో రైతులు

**అమనగల్లు,విశాలభారతి:** తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామంలో పందుల బెడద రోజు రోజుకు పెరుగుతోంది. షెడ్లు వేసి పెంచాల్సిన పందులు గ్రామంలో విచ్చలవిడిగా ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి. పందులు పెంచుతున్న నిర్వాహకులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని రైతులు వాపోతున్నారు. పంట పొలాల్లో వేసిన వేరుశనగ పంట,మక్కలు,ఆవులకు పెంచుతున్న గడ్డి ఇతర పంటలను నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవిలో ఉండే పందుల బెడద ఒక వైపు దానికి తోడు గ్రామం లో ఉండే పందుల బెడద ఒక వైపు అని వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారం చెయ్యాలని రైతులు వేడుకుంటున్నారు.



## ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు వెడల్పు పనులు

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.

**ఎల్బీనగర్ , విశాలభారతి:**

కామినేని బిగ్ బజార్ వయా మన్సూరాబాద్ చౌరస్తా నుండి సహార సుష్మా రోడ్డు వరకు రోజురోజుకు పెరుగుతున్న జనాభా దృష్ట్యా వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మీ దృష్టికి తీసుకుపోగా ఎల్బీనగర్ జోన్, జోనల్ కమిషనర్ హేమంత కేశవ పాటిల్ ఐఏఎస్ ప్రత్యేక చొరవతో ప్రధాన జంక్షన్ల రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఆ ప్రాంతాలు మన్సూరాబాద్ చౌరస్తా, పెద్ద చెరువు పోయే రోడ్ చౌరస్తా, శ్రీరామ్ నగర్ కాలనీ చౌరస్తా, కుమ్మరి బస్తి రోడ్, కామునికాంత చౌరస్తాలను పరిశీలించడని జరిగిందని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తెలిపారు.ఈ ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రధాన జంక్షన్ల రోడ్డు అభివృద్ధి పనులకు నిర్దిష్టమైన ప్రణాళికలు చేపట్టి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి కట్టుదిట్టమైన చర్యలు త్వరలోనే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ రమేష్ బాబు,డిఈ కనకయ్య, ఏ.ఈ స్వప్న, సీతారాం, బిజెపి నాయకులు మునగాల హరీష్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్, భీమనపల్లి సిద్ధు పాల్గొన్నారు.

## సబ్సిడీ పనిముట్లను దరఖాస్తు చేసుకోండి



**ఆమనగల్లు,విశాలభారతి:**

ఆమనగల్లు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు మంజూరు అయినట్లు ఆమనగల్లు ఏడిఏ శోభారాణి చెప్పారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. ఎకరం, అర ఎకరం ఉన్న రైతులు అర్హులని, ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తులు పొంది పూర్తి చేసిన దరఖాస్తులను ఆన్లైన్లో అప్లై చేయాలని కోరారు.

# ప్రాథమిక అంశాలపై పట్టు.. ప్రగతికి మెట్టు

- నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో స్పష్టీకరించిన శిక్షకుడు భరత్ భూసల్

**పటాన్ చెరు,విశాలభారతి**





ఏదైనా కొత్త అంశాలను నేర్చుకునేటప్పుడు, దాని ప్రాథమిక అంశాలపై పట్టు సాధిస్తే, అది దానిపై లోతైన అవగాహనను పెంచి ప్రగతికి బాటలు వేస్తుందని గీతంలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థి, జైశ్రీరామ్. ఐవోలో టెక్ లీడ్ భరత్ భూసల్ అభిప్రాయపడ్డారు. గీతం, హైదరాబాదులోని శిక్షణ, సామర్థ్య అభివృద్ధి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో 'ఇంజనీరింగ్ గందగోళం ఆరంభం: స్టార్టప్ లు, బృందాలను నడిపించడం, అమలు చేయడం' అనే అంశంపై శనివారం ఆయన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. నేపాల్ కు చెందిన భరత్, తన పరిశ్రమ అనుభవం, అభ్యాస ప్రయాణం నుంచి విలువైన విషయాలను తోటి ఔత్సాహిక విద్యార్థులతో పంచుకున్నారు. సాంకేతికత, స్టార్టప్ ల సంక్లిష్టతలను అధిగమించడంపై కొత్త దృక్పథాన్ని అందించారు. నిరంతరం మారుతున్న సాంకేతిక రంగంలో రాణించాలంటే, ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడం, నిరంతర సాధన, సవాళ్లను ఎదుర్కొంటూ స్థిరంగా ఉండడం యొక్క ప్రాముఖ్యతను భరత్ నొక్కి చెప్పారు. అధునాతన సాంకేతికతలను సమర్థంగా నేర్చుకోవాల్సిన ఆవశ్యతకు వివరిస్తూ, పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా మనమూ మారాలని స్పష్టీకరించారు. నిరంతరం ప్రగతిశీలంగా యోచించే మనస్తత్వాన్ని అలవరచుకోవాలని తోటి విద్యార్థులను ప్రోత్సహించారు. రెండు రోజులలో నాలుగు గంటల పాటు సాగిన ఈ శిక్షణలో, సాఫ్ట్ వేర్ డెవలప్మెంట్ లైఫ్ సైకిల్ (ఎస్ డీఎల్ సీ), గిట్ గిట్ హబ్, నిరంతర ఇంటిగ్రేషన్ (సీఐ), నిరంతర విస్తరణ (సీడీ) వంటి కీలకమైన పరిశ్రమ అంశాలను భరత్ వివరించారు. ఏడబ్ల్యూఎస్ వినియోగం, ఈసీ2 క్లౌడ్ సేవలను మెరుగుపరచడం, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సామర్థ్యాన్ని అన్వేషించడం వంటి అధునాతన భావలను విద్యార్థులకు పరిచయం చేశారు. అలాగే ఓ స్టార్టప్ ను ఎలా ప్రారంభించాలో ఆచరణాత్మకంగా వివరించారు. వ్యూహాత్మక అమలుతో సాంకేతిక నైపుణ్యాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను భరత్ వివరించారు. జీవితంలో అత్యుత్తమంగా రాణించాలంటే, తరగతిలో చెప్పే బోధనకే పరిమితం కాకూడదని, మన ఆసక్తికి తగ్గ అంశాన్ని ఎంచుకుని, స్థిరంగా, అంకితభావంతో సాధన చేస్తే విజయాన్ని అందుకోగలమని భరత్ పేర్కొన్నారు. సహచర విద్యార్థులు సంధించిన పలు ప్రశ్నలకు తగిన జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. తమ సహ విద్యార్థి అనుభవాలను తెలుసుకోవడానికి ఇతర ఔత్సాహిక విద్యార్థులు ఉత్సుకతను ప్రదర్శించారు. ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన వారికి వర్చువల్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానానికి తగ్గట్టు తమ విద్యార్థులను సన్నద్ధం చేయడంలో గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం చాటి చెప్పిందనడంలో అతిశయోక్తి లేదు.



## అక్రమ అరెస్టులు, నిర్బంధాలను విడనాడాలి

- హైదరాబాద్ లో ధర్నాలకు అనుమతి ఇవ్వాలి
- నిర్బంధం విడకపోతే ఉద్యమాలు ఉధృతం
- సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.రాజయ్య
- నిర్బంధంపై నిరసనగా సీఐటీయూ ర్యాలీ

**పటాన్ చెరు,విశాలభారతి**

రాష్ట్ర ప్రభుత్వ అక్రమ అరెస్టులను నిర్బంధాలను విడనాడాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.రాజయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు రోజులుగా రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత సీఐటీయూ నాయకులను, కార్యకర్తలను అన్ని జిల్లాల్లో అరెస్టులు చేయడం, ధర్నాలపై నిర్బంధాన్ని విధించడం నిరసిస్తూ శనివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్ నుంచి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులను నిర్బంధాన్ని అందరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వము అరెస్టులను నిర్బంధాలను వెంటనే విరమించుకోవాలని, ఈ రకమైన నిర్బంధాన్ని కొనసాగిస్తే భవిష్యత్తులో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్యం గురించి ప్రజా పాలన గురించి పదే పదే మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి హక్కుల కోసం సమస్యలు పరిష్కారం కోసం చలో హైదరాబాద్ వస్తుంటే ఎందుకు అరెస్టులు చేస్తున్నారని ప్రశ్నించారు. హైదరాబాదులో ధర్నాలకు ఎందుకు అనుమతి ఇవ్వట్లేదని అన్నారు. హైదరాబాద్ ధర్నాకు బయలుదేరే వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని, ఇదేనా ప్రజా ప్రభుత్వమని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హామాలి కార్మికులు, భవనిర్మాణ కార్మికులు, పరిశ్రమల కార్మికులు, బీడీ కార్మికులను, పరిశ్రమ కార్మికులను, సీఐటీయూ నాయకులను రాష్ట్రమంతా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ చర్యలు మానుకోవాలని, హైదరాబాదులో ధర్నాలకు అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, నాగేశ్వరావులు మాట్లాడుతూ.. ప్రజలు, కార్మికులందరూ రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించాలన్నారు. కార్మికుల సమస్యలపై రాబోయే కాలంలో మరిన్ని ఉద్యమాలు చేస్తామని అన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సంతోష్ గౌడ్, కిరణ్, శ్రీకాంత్, రాజశేఖర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వద్దు

- భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**

పరిశుద్ధ నిర్వహణలో అలసత్వం వహించవద్దని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. డివిజన్ వార్డు కార్యాలయంలో పలు పారిశుధ్య సమస్యలు, పార్కులలో చేపట్టవల్సిన పనులపై జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం, యుబిడి అధికారులతో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పారిశుధ్య నిర్వహణపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పనులలో అలసత్వం ప్రదర్శించకూడదని, చెత్తకుప్పలు లేకుండా చూడలని, చెత్త చెదరాం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీల్లో రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. భారతి నగర్ ను స్వచ్ఛమైన డివిజన్ గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. డివిజన్ లో బాభ్కట్ కొరత ఉంది అని, పార్కుల్లో గ్రీన్ వేస్ట్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. పార్క్ సంబంధించి ఇప్పటికే మంజూరైన పనులను త్వరగా ప్రారంభించాలని యుబిడి మేనేజర్ మానసకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ విజయ రామ రావు, సూపర్వైజర్లు అనిల్, శ్రీనివాస్, రాజు, జీలని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## నీటి బిందువు... ఆత్మ బంధువు

- నీటి పొదుపు తోనే భావితరాలకు భవిష్యత్తు
- నీటిని పొదుపుగా వాడుకోవాలి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

"ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా భూగర్భజలాలు , హిమానీ నదుల సంరక్షణపై రంగారెడ్డి జిల్లా కందుకూరు గ్రామంలో ప్లాంట్ లిపిడ్స్ ఇండస్ట్రీ సహకారంతో, పిఆర్డిపి , ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రానున్న ఎండకాల తీవ్రత దృష్ట్యా నీటిని వృథా చేయకుండా చాలా పొదుపుగా వాడుకుంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇండ్లలో, వ్యవసాయ క్షేత్రాల్లో మరియు ఇండస్ట్రీస్ ఆవరణలో వాననీటి సంరక్షణ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు,మరియు ఫాంపాండ్స్ తప్పక నిర్మించాలని అన్నారు. దీనివల్ల భావి తరాలకు నీటి సంపదను వారసత్వంగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో నీటి పొదుపు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీస్ యాజమాన్యం, సిబ్బంది, కార్మికులు మరియు భూగర్భజలశాఖ అధికారులు పాల్గొన్నారు.



## పది పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగొద్దు

- శంషాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ.నారాయణ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా,ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ఫోన్లను అనుమతించరాదని అన్నారు.ఎలాంటి మాల్ప్రాక్టీస్కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.


# ఎవరీ దేశ గురువు ?

## ఏ దేశానికి గురువు అంటూ ప్రజల్లో గుసగుసలు

- తెల్లని గుర్రంపై "దేశగురువుగా" మండలంలోని గ్రామాల్లో పర్యటన
- ముందు రోజే గ్రామాల్లో డప్పు చాటింపు

**విశాలభారతి, భీమదేవరపల్లి :**





దేవుని పేరుతో కొంతమంది గురువులు తమను తాము "స్వయం ప్రకటిత" గురువుగా శిష్యులతో ప్రకటించుకుంటూ, గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ, "తోచినంత దక్షిణ" ఇవ్వండంటూ యాచిస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ, గ్రామాల్లో బొడ్రాయి ప్రతిష్టలు, పూజలు, దేవుళ్ల ప్రతిష్ఠాపన చేస్తానంటూ గతంలో కొందరు లక్షల రూపాయల ఖర్చు అంటూ ప్రజల్లో అయోమయాన్ని నెలకొల్పారు. ప్రస్తుతం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాలలో "దేశ గురువు" పేరుతో గత నాలుగు రోజుల నుండి తెల్లని గుర్రంపై పసుపు రంగు బట్టలతో, నుదుట విభూది బొట్లు, రుద్రాక్ష మాలలతో తిరుగుతూన్నాడు. గ్రామానికి ముందు రోజే చేరుకొని డబ్బు చాటింపు వేయించి తెల్లవారుజామునే ఇంటింటికి వచ్చి ఆశీర్వదిస్తున్నాడు. అంతకుముందే తనతో ఉన్న ఇద్దరు శిష్యులతో ప్రతి ఇంటి నుండి బకెట్ నీళ్లతో గురువు గుర్రం కాళ్ళ ముందు పోయాలంటూ చెబుతూ, తోచినంత దక్షిణ సమర్పించాలని కోరుతున్నారు. ఈ విషయమై "విశాల భారతి" తెలుగు దినపత్రిక ఆరా తీయగా, ఈ దేశ గురువుది అనంతపురం జిల్లా అని, అతని పేరు జానకి రామ్ రెడ్డి అని, సూర్యాపేటలో మాకాం పెట్టి గ్రామ పర్యటనలు చేస్తాడని, ఆయన శిష్యులు చెబుతున్నారు. దేశ గురువు పేరుతో గ్రామాల్లో పర్యటించడంతో ఎవరిని నమ్మాలో, నమ్మకూడదో తెలియని సందిగ్ధ పరిస్థితులలో ప్రజలు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# నాలుగు పదుల వయసులో అందమేంటే శ్రియా

తెలుగు, తమిళ, హిందీ చిత్ర పరిశ్రమల్లో ఎనలేని అందంతో, నటనతో తనదైన ముద్ర వేసుకున్న శ్రియా సరన్ పేరు చెబితేనే ఓ గ్లామర్ గుర్తొస్తుంది. దాదాపు రెండు తరాల హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకొని ప్రేక్షకులను మెప్పించింది. ఇక ఈ బ్యూటీ, చాలా కాలంగా తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలోను షేక్ చేస్తోంది. అమ్మడు తన కెరీర్ లో గ్లామర్ పాత్రలకు ఎప్పడూ వెనుకాడలేదు. ఇప్పడు మళ్లీ ఓ బోల్డ్ అండ్ క్లాసీ లుక్‌తో సోషల్ మీడియా హీట్ పెంచింది. ఈసారి శ్రియా ధరించిన డ్రెస్సు డిజైనర్ మనీష్ మల్హోత్రా స్పెషల్ కలెక్షన్ లోనిది. బ్లాక్ కలర్ డీప్-వీ బ్లౌజ్‌కు మ్యాచ్‌గా మెరిసే సీక్విన్ సారీ, రిచ్ టోన్ లో ఉండటంతో స్టైలిష్ లుక్ అందించడమే కాదు, ఆమె అందాన్ని మరింతగా హైలైట్ చేసింది. బ్యాక్ క్రాస్ బ్లౌజ్ డిజైన్ ఆమె స్టైల్ కి ఇంకొన్ని మార్కులు వేసింది. క్లాసీ హెయిర్ కర్ల్స్, మినిమల్ మేకప్, చిన్న బిందీతో ట్రెడిషనల్ టచ్ ఉండేలా ఆమె స్టైలింగ్ ప్లాన్ చేశారు.ఈ ఫోటోషూట్ లో శ్రియా వేసిన ప్రతి పోజ్ ఫుల్ కాన్ఫిడెన్స్ తో కనిపించింది. ఆమె మైనపు విగ్రహంలా కనిపించే లుక్స్, ఎక్స్‌ప్రెషన్స్ చూసిన నెటిజన్లు తెగ ఫిదా అవుతున్నారు. "ఏజ్ జస్ట్ నంబర్", "ఫైరింగ్ లుక్", "గ్లామర్‌కు నిర్వచనం శ్రియానే" అనే కామెంట్లతో అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. నాలుగు పదుల వయసులో ఆ అందమేంటి శ్రియా అంటూ మరికొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ఆమె ఫిట్‌నెస్ చూసి ఆమె వయస్సు ఊహించలేం అనే స్థాయిలో నెటిజన్లు స్పందిస్తున్నారు. ఇన్ స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలతో పాటు ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ అక్షయ్ తీసిన క్లిక్‌లు ఇప్పడు వైరల్ అవుతున్నాయి. ఆమె లుక్ కి మేకప్, జ్యువెల్రీ, హెయిర్ స్టైల్ అన్నీ కాంప్లిమెంట్ గా పనిచేశాయి. నెక్స్ట ఆమె పలు బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో ఇలాంటి స్టైలిష్ లుక్స్ షేర్ చేస్తూ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలుస్తోంది. శ్రియా సరన్ సారీ లుక్ లో ఇచ్చిన ఈ స్టన్నింగ్ ఫోటోషూట్ మరోసారి రుజువు చేసింది.. ఆమె వయసు పెరుగుతున్నా, ఆమె గ్లామర్ మాత్రం రోజురోజుకీ రెట్టింపు అవుతోందని.





# ఇదేమి ఊచకోత సామీ!

ఇండియన్ సినిమా హిస్టరీలో ఇప్పుడు ఒక మలయాళ సినిమా అంచనాలకు మించి చర్చల్లో నిలుస్తోంది. స్టార్ హీరోలతో కాదు, మాస్ మసాలా లేకపోయినా, కంటెంట్ కంటెంట్ గానే ఉంటే ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో తాజాగా 'ఎల్2: ఎంపురాన్' నిరూపిస్తోంది. లూసిఫర్ సినిమాకు సీక్వెల్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటికే టీజర్, ట్రైలర్‌తో మంచి బజ్ సెట్ చేసుకుంది. కానీ ఈ బజ్‌ని క్యాష్ చేయడం చాలా సినిమాలకు కష్టమే. కానీ ఎల్2 మాత్రం దాన్ని వాడేసుకుంది.మోహన్‌లాల్ నటనకి ఉన్న క్రేజ్, పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌తో కూడిన స్క్రీన్‌ప్లేకి ప్రేక్షకుల్లోనూ ట్రేడ్‌లోనూ మంచి హైప్ ఉంది. ఇక ఆ ఆసక్తి వలన, విడుదలకు ముందే భారీ స్థాయిలో కనిపిస్తోంది. అంతేకాదు, ఇప్పడిదే సినిమాకు చరిత్ర సృష్టించే స్థాయిలో ఓపెనింగ్స్‌ను తీసుకురావడంలో కీలకంగా మారింది. భారీ బడ్జెట్‌తో, దేశవ్యాప్తంగా మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ చేస్తుండటంతో, 'ఎల్2: ఎంపురాన్'కు అన్ని కేంద్రాల్లోనూ భారీ అడ్వాన్స్ బుకింగ్స్ నడుస్తున్నాయి. లేటెస్ట్ టాక్ ప్రకారం, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రీ సేల్ వసూళ్లు రూ.20 కోట్ల మార్క్‌ను దాటేశాయట. మలయాళ సినిమా హిస్టరీలో ఇదే హయ్యెస్ట్ అని తెలుస్తోంది. ఇప్పటివరకు ఎవరూ అందుకోలేని స్థాయిలో మోహన్‌లాల్ ఈ చిత్రం ద్వారా మార్కెట్‌ను విస్తరించాడు. బుక్ మై షోలో 24 గంటల్లో 6.28 లక్షల టికెట్లు అమ్ముడవడం కూడా ఓ రికార్డే. ఇప్పటివరకు అల్లు అర్జున్ 'పుష్ప 2', ప్రభాస్ 'కల్కి 2898AD' వంటి బిగ్ బడ్జెట్ చిత్రాలకు మాత్రమే వచ్చిన రేంజ్ ఇది. ఈ హైప్ వల్ల ఫస్ట్ డే వసూళ్లు కచ్చితంగా కొత్త రికార్డులను క్రియేట్ చేయబోతున్నాయన్న అంచనాలు ఉన్నాయి. మలయాళం మాత్రమే కాదు, ఇతర భాషల్లోనూ బుకింగ్స్ స్టెడీగా పెరుగుతున్నాయి. తమిళ్, తెలుగు, కన్నడ రాష్ట్రాల్లో మల్టీప్లెక్స్‌లలో ఈ సినిమాకు స్పెషల్ స్క్రీన్లు కేటాయించబడుతున్నాయి. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంతో పాటు ఆయన నటన కూడా ఈ సినిమాకి మిలియన్ల ప్రేక్షకులను మళ్లించబోతున్నట్లు తెలుస్తోంది. మార్చి 27న రిలీజ్ కానున్న ఈ సినిమా మొదటి వారం పూర్తయ్యేలోపు ఈజీగా 100 కోట్ల మార్క్‌ను క్రాస్ చేయగలదా అన్నదే ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ఒక మలయాళ సినిమాకి దేశవ్యాప్తంగా ఈ స్థాయిలో ప్రేక్షకుల స్పందన రావడం అరుదైన పరిణామం. ఇది కేవలం మోహన్‌లాల్ స్టామినాకు కాదు, కంటెంట్‌కు ప్రేక్షకుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం. ఇక రిలీజ్ తర్వాత వసూళ్ల వర్షం ఎప్పటి వరకు సాగుతుందో చూడాలి.



# అఖిల్ పాజీలా ప్లాన్ చేస్తున్నాడా

'ఏజెంట్' ఫ్లాప్ తో అక్కినేని అఖిల్ ఏ రేంజ్ లో అలెర్ట్ అయ్యాడో చెప్పాల్సిన పనిలేదు. 'ఏజెంట్' రిలీజ్ అయి రెండేళ్లు సమీపిస్తున్నా? ఇంతవరకూ మరో సినిమా రిలీజ్ చేయలేదు. ఆ మధ్య 'లెనిన్' చిత్రాన్ని ఫైనల్ చేసి పట్టాలెక్కించాడు. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళికిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తోన్న చిత్రమిది. ఈ ఏడాది రిలీజ్ చేయాలని చూస్తున్నారు. ఇంకా తేదీ ప్రకటించలేదు. కానీ రిలీజ్ మాత్రం పక్కాగా ఉంటుంది. అయితే ఈ సినిమాతో సంబంధం లేకుండా అఖిల్ తదుపరి చిత్రాల గురించి కూడా సీరియస్ గానే ఆలోచన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో కొంత మంది డైరెక్టర్లను వెయిటింగ్ లో పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే యూవీ క్రియేషన్స్ లో అఖిల్ కి కమిట్ మెంట్ ఉంది. అనీల్ అనే కొత్త కుర్రాడు ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. వాస్తవానికి ఈ సినిమా ఇప్పటికే పట్టాలెక్కాలి. కానీ అనివార్య కారణాలతో డిలే అవుతుంది. అలాగే 'సామజవరగమన'తో మంచి గుర్తింపు దక్కించుకున్న త్రయంలో ఒకరైన నందుతోనూ ఓ సినిమాకి చర్చలు జరుపుతున్నాడుట. ఇటీవలే లైన్ వినిపించడంతో అది నచ్చడంతో డెవలెప్ చేయమని చెప్పాడుట. ఇందులో హీరోయిన్ పాత్రకు కృతిశెట్టి పక్కాగా యాప్ట్ అవ్వడంతో ఆమె ఫైనల్ అయ్యే అవకాశాలున్నట్లు సమాచారం. అలాగే పూరి జగన్నాధ్ కూడా అఖిల్ కి స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. దీంతో అఖిల్ ప్లానింగ్ ఎలా ఉందన్నది క్లియర్ గా అర్ధమవుతుంది. తొలి సినిమా నుంచి అఖిల్ ఇలా కొత్త దర్శకుల్ని లైన్ లో పెట్టింది లేదు. అనుభవ పూర్వకంగా ప్లానింగ్ ఎలా ఉండాలి? అన్నది ఇప్పడిప్పడే తెలుసుకుంటున్నాడు. ఈ విషయంలో డార్లింగ్ ప్రభాస్ ని అనుసరిస్తున్నట్లు కనిపిస్తుంది. ప్రభాస్ లాగే రెండు షిఫ్టులు పనిచేయగల్గితే? అఖిల్ మరింతగా షైన్ అవుతాడు. మరి ఆ ఛాన్స్ తీసుకుంటాడో ? లేదో.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.